ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]

శుక్రవారం : 14–5–'76
నలనామ సం. వైశాఖ బ. పాడ్యమి
సంపుటము : 69 సంచిక : 36

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సరచందా – రు. 33–80
ఆరుమాసాల చందా – రు. 16–90
విడి ప్రతి వెల 60 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003.

## విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
నటి రమాప్రభ
(ఫొటో : పి. ఇలంగో)

కథలు :

కొలువు ... 6
పత్నిమాల ... 10

సీరియల్ కథలు :

కనువిప్పు ... 16
కాలమిచ్చిన తీర్పు ... 26

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు–4, వారఫలం – 12, రాలిన ముత్యాలు–18, సినిమా–20, సామాన్యుని సణుగుడు–27, డాక్టర్ సలహాలు–28, ప్రశ్నావళి – 32, హైదరాబాద్ నోట్ బుక్–36, యువతరం–38, ఫాలాక్షుని డైరీ – 40.

# కొలువు

మంథా వెంకట రమణారావు

సింహాద్రి చిన్న చిన్న అంగలని పెద్దవి చేసినా, అయ్యా ముందుకి వెళ్ళిపోతున్నాడు. "అర్రె ఈడేడీ?" అనుకుంటూ అయ్య (తండ్రి) ఆగగానే, పరుగులుతీసి వెళ్లి అతడి చేతి వ్రేళ్లు అందుకొని నడుస్తున్నాడు.

జారిపోతున్న లాగుని ఎగదీసుకున్నాడు. పెద్దపండుగకీ అయ్య కొన్న జుబ్బాని అమ్మ ఉతికి తొడిగింది. బొత్తాము ఊడొస్తే జాకెట్టు పిన్ను తీసి పెట్టింది. నూనె రాసి జుత్తు నున్నగా దువ్వి, ఒక మల్లె మొగ్గ ముడిచింది. పరుగు తీసే సరికి పువ్వు పడిపోయింది. వెతికేడు. దొరకలేదు అయ్యా ముందుకి వెళ్లిపోయేడు. మళ్ళా పరుగు.

కాళ్లకి జోళ్లు లేవు. పొలం గట్టుమీంచి నడుస్తూ ఉంటే సూదిరాళ్లు గుచ్చుకుంటున్నాయి. సూర్యుడు ఉదయించి ఒక గంట అయింది. రాత్రి బాగా వర్షం పడడంవల్ల, పొలాలలోని నీరు, అద్దం ముఖంమ్మీద కొట్టినట్టు, సూర్యకిరణాలని ప్రతిబింబిస్తోంది. ఒంటికాలుమీద కొంగలు చేపలకోసం ధ్యానం చేస్తున్నాయి. ఆకుపచ్చని తివాసీలా వరిచేలు భూమిని కప్పేయి. గాలికి అవి కదిలినపుడు, ఎండా నీడా కలయికలవల్ల ఆకుపచ్చరంగు ఒకచోట దట్టంగానూ, ఒకచోట తేలికగానూ



ఉంది. సింహాద్రి కళ్ళు సూర్యకాంతిలో మెరిసేయి చల్లటిగాలి ముఖంమీదకి కొట్టగా హాయిగా ఉంది జుబ్బాజేబులో అమ్మనింపిన అటుకులు, బెల్లం ఉసి నోట్లో వేసుకున్నాడు

"ఓరి సింహాదిరీ! కాళ్ళు నొప్పెడతే నా బుజం ఎక్కు!" రామన్న ఆగి, కొడుకుకేసి ప్రేమగా చూస్తూ అన్నాడు

"నేను నడుస్తాన్రా అయ్యా!", ఆకాశమంత ఎత్తున్న తండ్రి తలనీ, దానిమీది పాగానీ గర్వంగా చూస్తూ అన్నాడు, "ఓవాం పాగా చుట్టి అయ్య యెంత పొడుగెదిగి పోనాడు!" అనుకున్నాడు. లంచేతుల జుబ్బా, ముతకపంచ, తలపాగా లో, రామన్న హుందాగా ఉన్నాడు

"దొరకాడ కెళ్ళుతున్నప్పుడు ఉతికిన బట్ట లేసుకోవాల " అని అమ్మ అంటే, అయ్య పదిపైసలిచ్చి లాడి అప్పన్నకొట్టుకి వెళ్ళి సబ్బుముక్క తెమ్మన్నాడు

లాడప్పన్న బుర్రమీద ఇప్పుడు రెండె వెంట్రుకలున్నాయి ఆ పల్లెలో కిరాణీ మకాణం ఇరవైఏళ్ళ క్రితం తెరిచినప్పుడు జుట్టు ఒత్తుగా ఉండేది. కాని ఒకొక్క రూకా విలవ వెయ్యడంతో వెంట్రుకలు రాల సాగేయి ఈ రెండు వెంట్రుకలూ రాలిపోయే సరికి లాభం పూర్ణవృద్ధి అనుకుంటాడు అప్పన్న టవునికి వెళ్ళి, టోకున, అతి చవకమార్కు వస్తువులని తెచ్చి, అతి ఖరీదైన బ్రాండు ధరకి చిల్లరగా అమ్ముతాడు బార్ సబ్బుని పది ముక్కలకి బదులు ఇరవై ముక్కలు చేసి ముక్క పదిపైసలకీ అమ్ముతాడు ఆ సబ్బు టవున్లో రద్దీ బ్రాండు

"ఒక్క సబ్బుముక్కియ్యవా దొరా!" అని అడగ్గానే సింహాద్రికేసి చూసి కన్ను మూసాడు " యెవరా! దూరంగా నిల్చో!" అని రిక్కేడు, బెల్లం, పప్పు, ఉప్పు కొనుక్కుంటున్న అలగాజనం ఒక కుష్ఠు రోగపు మనిషి వచ్చినట్టు దూరంగా జరిగేరు తన తప్పేమిటో సింహాద్రికి అర్థం కాలేదు అయ్యని ఒకనాడు అడుగుతే "ఈ జులుమ కింతేరా!" అన్నాడు,


రామన్నని మరోసారి చూసేడు సింహాద్రి వాడి దృష్టిలో ప్రపంచంలో అందరికన్నా అయ్యే గొప్పవాడు పొడుగైనవాడు. బలమైనవాడు! కాని అయ్యకి ఎవరూ మొక్కరు అయ్యే అందరికీ దండాలు పెడతాడు అయ ఎవరికీ దొరకాడు. అయ్యకి అందరూ దొరలే. అమ్మోరి సంబరానికి అయ్య బాణాకర్రతిప్పి కండలు జిగజిగా మెరిసినాయి! అయ్య పు లిసమేసి, 'జజ్జనా పుల్లులా.! జజ్జన పుల్లులా!' అని గెంతుతుంటే యెంత బాగు టాడయ్య!

పొలాలదాటి చిన్నమెట్టుఎంగి రోడ్డు ఎక్కే రిద్దరూ "ఇంకా యెంత దూరముందో." రోడ్డు పక్కని చిన్న పల్లెటూరుంది పర పులశాలలా వున్న పాకలో ఒక బడి నడు స్తోంది పంతులు కుర్చీలో కునుకుపాట్లు పడుతున్నాడు. సింహాద్రి బడిముందు ఆగి తనంత వయసులోనేవున్న పిల్లల్ని చూసేడు సింహాద్రిని చేతులూపి పిలిచేరు కొందరందులో కొంతమందికి ఒంటిమీద జుబ్బాలు లేవు కొందరు చింపిరి జుట్టులలోనూ, ఈన పుల్లలలాటి కాళ్ళూ చేతులలోనూ కూర్చొని కునికిపాట్లు పడుతున్నారు, కొందరు హాయిగా ఆడుకుంటున్నారు ●వరణలో.

రామన్న ఆగి, సింహాద్రిని కేకేసి పిలిచేడు సింహాద్రి తండ్రి దగ్గిరకి పరుగులెడుతూ వెళ్ళి అన్నాడు,,, "అయ్యా! నాను కూడా సదువుకుంటాన్నా?" "అలాగేరా!" రామన్న అన్నాడు.

సింహాద్రి చదువు గురించి ఇదివరకు చర్చ జరిగింది సింహాద్రి విన్నాడు "సింహాద్రిని ఇసుకూల్లో వెయ్యవా" అమ్మ అంది. "ఆడికి సదువెందుకె?" అన్నాడయ్య "సద వకపోతే యేటి చేస్తాడు? కసింత రాయడమూ, సదవడమూ వస్తే కచేర్లో దొరు కుద్ది నౌకరి! నీలాగే ఆడూ బుగత భూమి దున్నతూ ఉండిపోతాడా?" "పంతులు మనోడ్ని యిసుకూల్లో సేరుత్తాడా?" "పంతులు ఇస్కూలు కాపోతే బ్రాకోళ్ళ ఇస్కూలుంది" అమ్మకి అన్ని సంగతులూ ఎరిక. "సరే సూద్దాం" ఆ సంగతే మరచి పోనాడయ్య

పల్లెటూరు దాటేరు, పైన గూడులు ఉన్నవీ, గూడులు లేనివీ ఎడ్లబళ్ళు వెళ్తున్నాయి పట్నంవేపు ఒత్తుగా పరచిన ఎండు గడ్డిమీద వెదురు బుట్టలు పరిచి కూర్చున్నారు పల్లెటూరి స్త్రీలు. కట్టుకున్న చీరలు ఎన్నో రంగులవి. జుట్టు నున్నగా దువ్వుకొని మల్లెపూలు ముడుచుకున్నారు. వర్షాలు ఆరంభమయినా మల్లెపువ్వులు ఇంకా



వస్తూనే వున్నాయి. ముక్కుకి బంగారు వత్తులు చెవులకి దుద్దులు చేతులకి ఎర్రటి గాజులు, వాటినుధ్య వెండి కడియాలు

ఒక బండిలోని ముసలావిడ రామన్నను అడిగింది... "నీ కొడుకా?" రామయ్య గర్వంగా కొడుకుని చూసి... "ఔనమ్మా!" అన్నాడు

ముసలావిడ పక్కన కూర్చున్న వయసు లోని పిల్ల రామన్నయొక్క విశాలమైన ఛాతీని చూస్తోంది "బొట్టెడు అలసి పోతున్నాడు! ఏవూరెల్తారు?" సోగగాకళ్లెత్తి అడిగింది.

"సీపురుపలి!" ఆమె కళ్లలోకి సూటిగా చూడలేక ఏటో చూస్తూ అన్నాడు రామన్న

"సుట్టపు స్తూపుకా?" అడిగింది యువతి.

"కాదమ్మా తాసిల్దారు దొర అజరు అగమన్నాడు."

"అపీచుపనా?" ముసల్ది అడిగింది అర్ధమయినట్టు.

"యినమ్మా! నా అయ్య, తాత కాలం నించి బుగతల భూమి దున్నుకుంటున్నాం పెద్ద బుగత సచ్చిపోనాడు సిన్న బుగత భూమి ఒదిలి పొమ్మంటున్నాడు ఏడికిపోతాం దొరా .. మీ పాదాలకాడే బతుకుతున్నాము తాతలకాడ్నించి... యిది నాయమా? అంటే తాసిల్దారు దొరకి రిపోర్టిచ్చిండు. ఈ ఏడు భూమిని దున్ననివ్వనేదు! ఏటవుద్దో ఏటో?" తన సంగతి చెప్పుకొన్నాడు రామన్న

"యియాలా రేపు న్యాయంనెదయ్యా..." అంది ముసలావిడ.

## కొలువు

"మీ బొట్టెనా?" మర్యాదకి అడిగేడు రామన్న. ఇప్పటివరకూ కత్తి చూపులు చూసి ఇప్పుడు పువ్వంత నాజూకుగా సిగ్గు పడింది పడుచు

ముసల్ది కళ్లు ఒత్తుకుంది. "ఏటి సెప్పమంటావ్ బాబూ! దీనల్తొర్తి సీపురు పల్లి. ఏ మూర్తాన్న పెళ్లిజేసేమోకాని, దీని కాపురమిలాగయినాది!"

"ఏటయింది?" ఆత్రంగా అడిగేడు రామన్న.

"అడిబుద్ది మంచిదికాదని తెలిసింది కాదుబాబు! లాగుడలవాటు. ముండలు న్నారు. తాగొచ్చి దీన్ని సితకతన్నేవోడు ఒంటిమీది బంగారమల్లా అమ్మేసి పుట్టింటికి తోలినాడు. యిప్పుడు మారుమనువు సేసుకుంటాట్ట. దీన్నొట్టికెళ్లి, యిది నీ బారియ.. యేలుకుంటావో... సంపుకుంటావో నీ యిష్టం! అని సెప్పి ఒదిలి పెడతాను.."

పడుచుపిల్ల కన్నీరు తెచ్చుకోలేదు సింహాద్రిని చూస్తూ అంది "బొట్టెడ్ని బండిల కూకుండపెట్టు. అల్సిపోనాడు!"

తన కులం అడుగుతారని భయంవేసి "ఎందుకమ్మా. అల్లదేకదా ఊరు ఒస్తామమ్మా! నా పేరు రావన్న. బొట్టెడు పేరు సింహాద్రి..." అని సింహాద్రిని భుజం మ్మీద కూర్చోపెట్టికొని ముందుకు సాగేడు రామన్న.

అయ్యని ఆడోళ్ళందరూ మంచిగే చూస్తా రనుకున్నాడు సింహాద్రి అమ్మా అయ్యనెలా చూస్తదో, ఈయమ్మా (యువతి) కూడా అయ్యని అట్టానే జూసింది చిన్న రోడ్డు వదిలి తారురోడ్డు ఎక్కేరు... లారీలు.. కారులు, బస్సులూ వస్తూపోతున్నాయి. కావిళ్లతో మనుష్యులు చీపురుపల్లి మార్కెట్టుకు దినుసులు పల్లెలనించి తీసుకవెళ్తున్నారు పాలూ, పెరుగును, కూరగాయలూ, గంపలలో, స్త్రీజనం నెత్తిన పెట్టుక నడుస్తున్నారు


"అద్గదే సీపురుపలి!" దూరంగా తెల్లటి వెల్లతో అగపడిన ఇళ్లని చూస్తూ కేకేసేడు సింహాద్రి. లయ్య భుజం ఎక్కితే వాడికి తాటిచెట్టెక్కినట్టుంది వాడి మనసులో ఒకసారి అమ్మా అయ్యలతో పట్నం వెళ్లి బయస్కోపు, చూడడం గుర్తుకొచ్చింది... ఎంతో బాగుంది బయస్కోపు రావుడూ.. రావనాసురుడూ పట్నంలో అన్నీవుంటాయి.

ఇవాళ అయ్య, సింహాద్రికి చీపురుపల్లిలో అయిసిప్పిస్తానన్నాడు, తను చెప్పినట్టు తాసిల్దారు కాళ్లమీద పడితే ఎవరి కాళ్లమీదన్నా పడడం చిన్నతనంగా తోచింది సింహాద్రికి. అయ్య అందరికీ భయపడి తిరుగుతాడు. కాని అయ్యకీ కోపం ఒస్తూ ఉంటాది అనుకున్నాడు సింహాద్రి పుల్లిగాడు అమ్మ సెయ్యి పట్టుక లాగినపుడు ఆడి మక్కెలిరగదన్నేడయ్య.

చీపురుపల్లి ఊరులోని కొచ్చేరు సింహాద్రీ, రామన్నా, సింహాద్రి భుజంమీంచి దిగి నడవ సాగేడు ఇళ్లనీ, మనుష్యులనీ చోద్యంగా చూస్తున్న వాడికి ప్రపంచం అందంగా కనిపించిందాక్షణం కాఫీ హోటల్లోంచి సినిమా పాటలు విన్పిస్తున్నాయి. బస్టాండులో రంగు రంగుల బస్సులున్నాయి ఎక్కమంటూ. "యీ బస్సెక్కడమే యెప్పుడూ అయింది కాదు. జా॰ .మనెళ్లిపోతది ... ఈ పట్నంలో ఉండిపోతే యెంత బాగుంటది!" శోభన్ బాబు, వాణిశ్రీల, రంగు రంగుల పోస్టర్ చూసి వాళ్లిద్దరూ అయ్యా, అమ్మలంత బాగున్నారనుకున్నాడు.

కనబడిన వాళ్లని "బాబూ. తాసిల్దారు దొర దిగే బంగలా యేడుంది?" అని అడుగుతూ, కొందరిచేత తెలీదనిపించుకొని, కొందరినించి అందిన తప్పు సమాచారంతో

(42వ పేజీ చూడండి)



బ్యాంకు పరీక్షలా !!!

C.A.I.I.B. పరీక్షకా !


బ్యాంకు ప్రమోషన్ పరీక్షకు


# చదవండి!

**A companion to Banking Law and Practice,**

by

**T. N. MURTI and V. P. SASTRI,**
Vijnanavahini, Purnamvari Street,
Godugupet, MASULIPATNAM.
**Rs. 14/- + Rs. 3/- [Postage]**




# కొలువు

(8వ పేజీ తరువాయి)

ఊరికొసవరకూ వెళ్లి, ఆఖరికెలాగయితేనేం రహదారి బంగళా చేరుకున్నారు.

"యిదే దొర బంగలా!" భయంగా, సింహాద్రితో అన్నాడు రామన్న. రామన్న భయం చూసి సింహాద్రీ భయపడ్డాడు. అయ్యకేదీ అవకూడదు, అని అమ్మోరికి మొక్కేడు.

బంగాళా చుట్టూ మూడడుగుల ఎత్తు గోడ ఉంది. బంగళా ఆవరణలో ఒక పెద్ద చింతచెట్టు కొమ్మలని నాలుగు దిక్కులా విస్తరింపజేసి'జుత్తు విరబోసుకున్న ఉన్మాదిని లా ఉంది. బంగళా రెండు గదులది. ముందుకు వరండా ఉంది. మీదనున్న పెంకులు వర్షానికీ, కాలంవల్లా మకిలి పట్టేయి. గోరింటపూలచెట్లు పెంకులమధ్య మొలిచేయి. వరండాలో రెండు పాత కుర్చీలు దేవుడులేని పీఠాలలా బోడిగా ఉన్నాయి.

చింతచెట్టు నీడ రోడ్డుమీద కూడా పడుతోంది. రోడ్డుమీది నీడలో ఒక కర్ర గుమ్మటంలో కిల్లీబడ్డీ వెలిసింది. కిల్లీబడ్డీలోని సీసాలనిండా రంగు రంగుల కలర్‌నీళ్ళు, సూర్యకిరణాలలో మెరుస్తూ, ఇంద్రధనస్సు అక్కడకి దిగొచ్చినట్టుగా కాంతులు విరజిమ్ముతున్నాయి. గ్యాసు తక్కువున్న గోళీ సోడాలు, జలుబు చేసిన వాడిలా తుమ్ముతున్నాయి. కిల్లీకొట్టులో ఒకడే కూర్చోగలడు. సముద్ర కెరటంలా విరుచుకపడే జుత్తుతో, ఒక మధ్య వయస్కుడు కిల్లీలు కడుతున్నాడు, సోడాలు కొడుతున్నాడు, కల్లు రొట్టెలు అమ్ముతున్నాడు...ఆ గుమ్మటంలో కూర్చొని.

కిల్లీకొట్టు దగ్గర ఆగి రామన్న గిరజాలవాడిని అడిగేడు..."బాబూ! దొరగారొచ్చినారా?"

"ఎవ్వడ్రా ఆ దొర? యెక్కడికొస్తాడేటి?" విసురుగా అన్నాడు ఆ కిల్లీ మనిషి.

"అయ్యా! నాకొక సోడా యిప్పించవా?" కోరేడు సింహాద్రి.

రామన్న కొట్టువాడిని మంచి చేసుకొందుకీ ఐదు పైసలు తీసి ఇస్తూ "ఒక సోడా ఇయ్యి బాబూ!" అన్నాడు. కిల్లీవాడి ముఖంలో ప్రసన్నత కనిపించింది. నీళ్లలో ఉన్న గోలెంలోనించి ఒక గోళీ సోడా తీసి, చూపుడు వేలితో కొట్టేడు. సోడాబుడ్డి ఏనాడూ స్నానం చెయ్యని మనిషిలా చుండు పట్టి వుంది. సింహాద్రి సోడాని ఆప్యాయంగా తాగేడు. పట్నంలో సోడా తాగుతున్నందుకు వాడి మనస్సు ఉరకలు వేసింది. "ఏ దొరన్నావు?" కిల్లీవాడు అడిగేడు.

"తాసిల్దారు దొర, బాబూ!"

"ఆడా! ఇంత పెందలకాడే ఆడెందుకొస్తాడు. పూటుగాలిని, తొంగొని, రెండు గంటల్లు ఒయిజాగ్ ఎక్స్‌ప్రెస్‌లో దిగుతాడు! ఏటి సంగతి?" దొరంటే అంత తేలికగా మాట్లాడటం రామన్నని ఆశ్చర్య పరచింది.

సంగతంతా చెప్పేడు, కిల్లీకొట్టువాడే దొర అయినట్టు. అంతా విని వాడడిగేడు, "దచ్చిన తెచ్చేవా?"

"ఏటన్నావు బాబూ?" అర్థంకాక అడిగేడు రామన్న.

"య్యాం...య్యాం!" చేతితో చిటిక వేస్తూ కళ్ళు ఎగరవేసేడు.

రామన్న కర్థమయింది. దొర అలాటోడైతే తన పని సరి! "నాకాడేటుంది బాబూ! ఏపూట కాపూట గంజినీరు కాని, అంబలికాని దొరకడమే కట్టమౌతోంది..." దీనంగా అన్నాడు.

సానుభూతి చూపిస్తూ పెదవులు చప్పరించేడు కిల్లీలవాడు. "ఎల్లి ఆసింత సెట్టుకింద కూకో. పన్నెండుకి మా పెద్దమ్మ ఎట్టిన రాజుల మిలటరీ ఓటలుకెళ్లి బోం చెయ్యండి. రేటు రెండ్రూపాయులు: బస్‌స్టేండ్ కాడుంది వోటలు..." అని సిఫార్సు చేసేడు.

చింతచెట్టు నీడని ఇద్దరూ కూర్చున్నారు. నీడ చల్లగావున్నా ఈగలబారి జోరుగా ఉంది. రాత్రి వర్షం పడటంవల్ల నేలంతా చెమ్మగా వుంది. కిల్లీకొట్టు క్రిందనిపారే మురికి కాలువ కంపు గాలిలో కలిసి ముక్కుకి తగుల్తోంది. బంగళా చౌకీదారు యమకింకరుడిలా ముఖం పెట్టి, కంపులో పోటీగా బాధ పెట్టడానికి వచ్చేడు. "ఈడ కూచున్నావ్ ఎవరు నువ్వు! ఎల్లెల్లు బయటికి! బంగలా నీ తాత కట్టించనేదు!"

"తాసిల్దారు దొర ఆజరవమన్నాడు—ఎప్పుడొస్తాడు దొర?" చేతులు కట్టుక అడిగేడు రామన్న.

చౌకీదారు ధోరణి మారింది. "రాజా! మద్దినాలొస్తాడేమో?...నీకాడసొగాకుందా?"

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడివద్ద, తెనాలి.
బ్రాంచి: 9 డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

క్రొత్తగా కనిపెట్టిన
(హోమ్ సినిమా ప్రొజెక్టరు)



మీరు రంగుల చిత్రములు, నాట్యములు, మరియు నటనను స్క్రీన్‌పై వేసి ప్రదర్శనశాలలో చూచినట్లు మీ కుటుంబముతో మరియు స్నేహితులతో సహా ఇంటిలో చూచి ఆనందించండి. 35mm. ఫిలింసు కూడా ప్రదర్శించుటకు వీలైనది. ఇది విద్యుత్ లేక టార్చి సహాయంతో ప్రదర్శించవచ్చును. 25 గజములు ఫిలిం మరియు బొమ్మల సూచనల నేర్పు పుస్తకము ఉచితము. ధర రు. 30/- పోస్టేజి రు. 7-50 అదనము. జర్మన్ మోడల్ ధర రు. 45/- పోస్టేజి రు. 8-50 అదనము. రిఫైన్డ్ స్క్రీన్ రు. 5/- అదనంగా ఒక గజం ఫిలిం ధర రు. 25 పైసలు.

6 షాట్సు పిస్టల్
(లైసన్సు అవసరములేనిది)



దొంగలు మరియు క్రూరమృగముల బారినుండి మీరు రక్షించుకొనుటకు రష్యన్ మోడల్ ఆటోమాటిక్ పిస్టల్. నాటకములకు, సర్కస్సులకు ఉపయోగకరమైనది. 100 షాట్లు ఉచితము. ధర నెం. 555 రు. 14-50. డీలక్సు (నెం. 777) రు. 24/- లెదరుకేసు బెల్టుతోసహా (SUP) రు. 10/- అదనపు షాట్లు 100కు రు. 2/- పోస్టేజి అదనము. నేడే మీ ఆర్డర్లు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి.

VIJAY AGENCIES (APT)
CHHAPETI, ALIGARH (U.P.)

## కొలువు

అని చెయ్యి జాచేడు. తెచ్చుకున్న ఒకే ఒక్క చుట్టపీక తీసి వాడి కిచ్చేడు రామన్న.

సింహాద్రికి కదలకుండా కూర్చోడం వచ్చు లేదు. ఇదివరకు వాడు సినిమా చూపుకి వచ్చి నపుడు చీపురుపల్లి, రాత్రి ముసుగు వేసుకొని వెన్నెల పొడరు అద్దుకొని, విద్యుద్దీపాలనగలు ధరించి, అందంగా ఉన్నదన్న భ్రమ కలిగించింది. ఇప్పుడు చీకటి ముసుగు, వెన్నెల మెరుగు, దీపాల అలంకరణ లేక, అదేపట్నం, మట్ట మధ్యాహ్నం నగ్నంగా, వెలుగుగా ఉంది. కాలవ కంపు, దోమల దాడి, ఈగల దండయాత్ర, మనుష్యుల తోపులాట. బస్సుల రొద, ఇరుకుసందుల సంకుచితత్వం, వ్యక్తుల స్వార్థం, దుఃఖం, బాధ, చీదర, క్రూరత్వం ఇవన్నీ పగలు, సూర్యకాంతిలో, చూడాలను కుంటే కనిపిస్తాయి. సింహాద్రి చిన్న మనసుకి ఇవన్నీ చూసే నేర్పులేదు. వాడికి పల్లెటూరుతో పోలుస్తే ఈవూరు బాగుంది. రోడ్లు బాగున్నాయి. ఇళ్ళు చాలా బాగున్నాయి.. బస్సులు అందంగా వున్నాయి. మంచి బట్టలు తొడుకున్న బాబులూ, అమ్మలూ విడినపువ్వులలాగున్నారు. స్కూలుకి వెళ్లే పిల్లలు విడబోయే మల్లెమొగ్గలలాగున్నారు. కాని వాడి కళ్లకు కనిపించలేదు. వారి మనసులలో గూడుకట్టుకున్న చీకటి, ఆతృత, భయం, తెల్లబట్టల దొరల బుర్రలలో నల్లటి ఊహలున్నాయనీ, అందమైన చీరలుకట్టుకున్న అమ్మల మనసులలో కోరికల సర్పాలు విషం కక్కుతున్నాయనీ, మొగ్గల్లా అగపడే ఆ స్కూలు పిల్లల కడుపులలో ఆకలి ఉందనీ వారిలో చాలామందిని అది బాధిస్తోందనీ వాడికి తెలీదు.

కాలాన్ని ఎలా వేగంగా ఖర్చు చెయ్యడమో తెలియక దిగులుగా కూర్చున్నారు ఇద్దరూ: మూడుగంటలు గడిచేయి. దొర ఎంతకీ రాడు. ఇక్కడెవరికీ తమ సంగతి పట్టే పట్టదు! కూమూరురో అయితే ఏ కొత్తవాడొచ్చినా కనిపించిన ప్రతివాడూ అడుగుతాము "ఏవూరు మంది ఎవుడింటికొచ్చినావు ఏటి జేస్తుండావు..." అని.

ఏమీ తోచక బంగళా అంతా చుట్టబెట్టేడు సింహాద్రి. పెరట్లొ నుయ్యి ఉంది. ఊళ్లోని స్త్రీ జనం, పనిమనుష్యులు వచ్చి నీళ్ళు తోడుకవెళ్తున్నారు. చపటా నిండా బిందెలు. బిందెకొక్క ఆడది. ప్రతి ఆడదాని నోరూ ఒక లౌడ్‌స్పీకరు. తాటిఆకు చేదలతో నీళ్లు తోడుతూ, మగాడు వినడాని క్కూడా సిగ్గుపడే సంగతులన్నీ మామ్మూలు సంగతులలా చర్చించుకుంటున్నారు. కోపం లేనప్పుడు తన గూడెంలోని మనుష్యులుకూడా ఇలా ఎపుడూ మాట్లాడుకోరు. అయ్య ఒక్కనాడూ తప్పమాట మాట్లాడనేదు. అమ్మ యెప్పుడూ యెవురితోనూ తప్పమాట సెప్పనేదు. యిది టవునుగదా ... యిక్కడట్టానే ఉంటది! అనుకున్నాడు సింహాద్రి.

బంగళా గదిలోకి తొంగి చూసేడు. మంచం, పరుపూ, టేబిలూ, కుర్చీ ఉన్నాయి. గదులెంతో బాగున్నాయి. కిటికీదగ్గర గూడు కట్టిన కందిరీగ పొడవడాని కొచ్చింది. కంది రీగకికూడా కులం తెలుసు కామోసు...రోడ్డు మీది పెంటకుప్పదగ్గర ఇద్దరు ముష్టి కుర్రాళ్లు కాళీ డబ్బాలకోసం కొట్లాడు కుంటున్నారు భయంకరంగా...పింపిరి పట్టిన డబ్బాని చెరొకపక్కా లాగుతున్నారు. సింహాద్రికి భయంవేసింది.

"అయ్యా! ఆకలేస్తోందిరా!" ఆకలికి ఓర్చుకోలేక అన్నాడు సింహాద్రి.

సూర్యుడు నడినెత్తిమీది కొచ్చేడు. ఎండ చుర్రుమంటోంది. ఉదయమే దొర దర్శన మయిపోతుందనీ, వెంటనే ఇంటికి పోవచ్చనీ, ఏభై పైసలు మాత్రం తెచ్చేడు రామన్న. ఇప్పుడు రోజల్లా ఇక్కడుండాలి. దొర ఎప్పుడొస్తాడో తెలీదు. దొరలకి, దొరలుకాని వాళ్ల బాధలేం తెలుస్తాయి? ఇంక ఈ సింహాద్రికి ఏదో ఒకటి తినిపించాలి ...

కిళ్లీకొట్టు దగ్గరకి ఇద్దరూ వెళ్లేరు. ఎలకపిల్లల్లా కనిపిస్తున్న పళ్లతో మాగిన నల్లటి అరటిపళ్ల గెల వ్రేలాడుతోంది కిళ్లీకొట్టు మొగలో. ఈగలు వాటిమీద భరత నాట్యం చేస్తున్నాయి.

"అరటిపండు కరీదెంత?" రామన్న అడకువగా అడిగేడు.

"తాసిల్దారింకా రానేదా? ఆడువోయి జాగ్‌లో కాని రాడు ... పండు పదిపైసలు. యిది తింటె నీకేటి కడుపు నిండుద్ది? ఓటలుకెల్లరాదా?"

"బేగి ఎళిపోతామనుకొని పైసలు తక్కువ తెచ్చినాను..." సిగ్గుపడుతూ రామన్నచెప్పేడు.

"నీకాడ ఎన్నిపైసలున్నయి?" కిళ్లీకట్టి,

40 సం॥ అనుభవం
పరిబీజము బుడ్డలు బీజకులు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు
రే అండ్ కో రిజిస్టర్డు ఆసుపత్రి
గాలిగూడ నయబస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీస్ ఫోన్ 42870, ఇంటి ఫోన్: 38544


# కొలువు

కళ్ళు తురికిస్తూ అడిగేడు కిళ్ళీలవాడు.

"నలభై అయిదు పైసలున్నాయి. దారి ఖర్చుకి పదిహేను పైసలు కావాల!"

పదిహేను పైసలకి దారిలో ఈ పల్లెటూరి వాడికి ఎవరేమమ్ముతారో, ఏ ఆస్తులు ధారపోస్తారో అర్థంకాక ఆశ్చర్యంగాచూసేడు కిళ్ళీల మనిషి. ఉతికినా మాసినట్టే కనిపించే చిరిగిన ముతక బట్టలతో, ముఖంలో నిజాయితీతో, కళ్లలో దైన్యంతో నిల్చున్న రామన్ననీ, అతడి పక్కని నిల్చున్న ఎనిమిదేళ్ల సింహాద్రినీ చూసేసరికి వాడికి తన తండ్రీ, చిన్ననాటి తనూ గుర్తుకొచ్చి మనస్సు కరిగింది. సీసా రేకు డబ్బాలోంచి ఒక పెద్ద డబల్ రొట్టె తీసి రామన్న కియ్యబోతూ అన్నాడు. "యిద్దరూ తిని, మాతికాడ నీరు తాగి కసింత సెట్టుకింద తొంగోండి! ఆ దొర... కొడుకెపుడొస్తాడో? ఇయాళా రేపూ అందరూ దొరలే. ఎపుడూ మన సంగతడిగినోడు నేడు!" తనని కూడా కలుపుకొని వేదాంతం మాట్లాడేడు.

రొట్టెవేపు ఆనందంగా సింహాద్రి చూసేడు కాని రామన్న బెదురుగా చూసి, "ఎన్నిపైసలు బాబూ?" అని అడిగేడు.

"ఎంతయితేనేట్లే... పోన్లెడూ సువ్వు తినండి!" అన్నాడు కిళ్ళీలవాడు.

"ఊరికనే నాకొద్దు బాబూ! సువ్వు మాత్రం కొనలేదా?" రామన్న అలా అనేసరికి కిళ్ళీలవాడు నమ్మలేకపోయేడు చెవులని. ఉల్లాగా ఒక వస్తువుని తీసుకోమంటే ఉల్లాగా నాకొద్దు, ఖరీదిస్తే కొనుక్కుంటాను అన్న వ్యక్తులు కూడా లోకంలో ఉన్నారా, అనిపించింది.

"ముప్పయి పయిసలియ్యి!" దారి ఖర్చుకి పదిహేను వదిలిపెట్టేడు. రొట్టె ఖరీదు ఎనభై పైసలు. అమ్మకం ఖరీదు రూపాయి. లాభం లేకపోగా. నష్టం ఏభై పైసలు. బొడ్లో దగ్గర నించి డబ్బులుతీసి, ఆరు ఐదుపైసలు లెఖ్ఖచూసి రామన్న ఇచ్చేడు. "నీకు నష్టంలేదుకదయ్యా?" అని అడిగేడు. రామన్నకి రొట్టె ఖరీదు ఏనాడూ తెలియదు. ధాన్యం పండించినా అంబలి తప్ప మరేమీ తాగి ఎరుగడు. బుగతకివ్వవలసిన భాగంపోగా, మిగిలిన ధాన్యం అమ్మితె అంబలి తాగడానికి డబ్బులొస్తాయి ఏడాదికి. ప్రపంచంలోని పాలు, పళ్ళూ, రొట్టెలూ దొరల కోసమే కాని తన కోసం కాదని వాడు నమ్మేడు. అవి అమ్మకానికే, తను వాడడానికి కాదు. అవి పెల్లడం వల్లనే తనలాటి వాళ్ళు బతుకుతున్నారు. దొరలు తిననివి, తను తినేవి, ఆ డబ్బులతో కొనుక్కోగలడు. అదే లోకధర్మం. దీనికి వ్యతిరేక భావాలు రామన్నకి ఎప్పుడూ రాలేదు, కాని ఈ అంబలి కూడా తనకి దొరకని స్థితి వచ్చేటట్టుంది. ఈ ఆపద గడవకపోతే తన బతుకూ, తన సంసారం బతుకు గాలిపాలే. (ఇంకాఉంది)


ఋతుక్రమం ఆలస్యమైతే?
విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి
దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టుకుదేవిపిల్సు బాగుగ గుణమిచ్చును
1 అన్నిసందర్భములలోను శీఘ్రముగాను, అమోఘము గాను పనిచేయును...
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు


ప్రతిచోటదొరకును
FULL COURSE 28 TABLETS Rs 11/-
HALF COURSE 14 TABLETS Rs 6.50
Mfrs:- SEENU & CO., MADRAS-21. Stockists: City Phrma Distributors, Vijayawada-1. Also Avilable at all leading Chemists & Druggists.

మేక్స్ కాఫీ
సరియైన పద్ధతిలో తయారైనది
ఉత్సాహమునిచ్చును
మీరు కూడా ఒకసారి వాడిచూడండి
Mfg:-
నీలగిరి కాఫీవర్క్సు
H.O. రాజమండ్రి.


బ్రాంచీలు:- విశాఖపట్నం, అమలాపురం కాకినాడ, విజయనగరం.
రాజమండ్రి : ఫోన్—2454 & 887; విశాఖపట్నం : ఫోన్—2076



Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

"నాకుకిట్టి నకరీదే అదీ యింకెళ్లు"రొట్టె యిచ్చి అన్నాడు దుకాణం కుర్రాడు

"నీకు దండం బాబూ! నువ్వు సానా మంచోడివి!" దీవించి చెట్టు కిందకి వెళ్లేడు రామన్న

రొట్టెని పట్టుకొని వాసన చూసేడు సింహాద్రి దానిమీద ఎన్నో పేరులున్నాయి. "అయ్యా! ఇదింటికొట్టుకెళ్లి అమ్మ కిద్దామే!" అమ్మ ముఖంలోని ఆనందం తలచుకొనే సరికి సింహాద్రి ఆకలి తగ్గి పోయింది. ఇంతమంచి రొట్టె ఒక్కడూ సగం తినడానికి మనసొప్పలేదు.

"అట్టాగే నేరా!" అంటూ రామన్న కాగితం చింపి రొట్టెని మూడుభాగాలు చేసి, ఒకభాగం సింహాద్రికిచ్చి, తను ఒకభాగం ఉంచుకొని, మూడోది తలపాగాలో మూట కట్టేడు పాగా మళ్లీ తలకి చుట్టుకున్నాడు. సింహాద్రి రొట్టెని వాసనచూస్తూ, చిన్న చిన్న ముక్కలని చిదిమితింటూ, తినేస్తున్నానే అని బాధపడ్డాడు. తినీసేక మరి సరదా ఉండదు, తినకపోయినా సరదా ఉండదు. గట్టిచిక్కే ఎంత వేగం తగ్గించినా, రొట్టెలు తినడం వేగంగా అయిపోయింది. తరవాత నీళ్లకోసం నూతిదగ్గరికి వెళ్లేరు. సూర్యుడు నెత్తిమీదకొచ్చినా అక్కడి బిందెల సంఖ్యా, స్త్రీల సంఖ్యా తగ్గలేదు.

"ఏటి కావాల?" ఒక అప్పలమ్మ వీళ్లని చూసి, మాటలాడింది.

"కాసిని నీల్లు పొయ్యి తల్లీ! దాగ మేస్తుంది" రామన్న అర్థించేడు.

"ఏ వూరు మంది?" అని అడిగింది నీళ్లతోడి రామన్న దోసిట్లో పోస్తూ. "కూమూరమ్మా!" ఏ కులం, అని అడగ నందుకు సంతోషించేడు. సింహాద్రి కూడా తాగేడు. ముఖాలు కడుక్కున్నారు. "ఒస్తా నమ్మా!" "మంచిదయ్యా!" ...

"తొంగుంటావేట్రా?" కొడుకుని అడిగేడు. దొరలంతా కూడు తిన్నాక పగలే తొంగుంటారు. రాత్రేళ ఆళ్లకి నిద్దర తక్కువ. తవలాటోడికి పగలు నిముసమన్నా తీరుబాటుండదు. పెందలకాడే నాగలొట్టుక పొలంపనికి పోతే, సీకటిపడ్డాకే తిరిగి రావడం. "పడుకోను" అన్నట్టు తల ఊపేడు సింహాద్రి.

సింహాద్రికి ఆకలి తగ్గింది. దూరంగా ఉన్న పెద్ద రోడ్డుమీది బస్సుల రాకపోకలు

# [illegible]

## మంథా వెంకట రమణారావు


*(గత సంచిక తరువాయి)*

సంతోషంగా చూస్తూ కూర్చున్నాడు. ఏ బస్సునడైనా అది 'సికాకులం' బస్సే అనుకుని రామన్న ఉలికిపడి నిల్చుంటున్నాడు. ఎన్నో బస్సులు వచ్చేయి .. పోయేయి ... కాని తాసిల్దారు దొర జాడలేదు ...

చల్లగాలి తగులుతూవుంటే కొద్ది కునుకు పట్టింది రామన్నకి. కూర్చొని కునికిపాట్లు పడుతూవుండగా ఒక సరికొత్త లేలెండ్ బస్సు వచ్చి రహదారి బంగళా ముంద ఆగడమూ, "దొరొచ్చేడు! దొరొచ్చేడు!" అని అరుస్తూ చౌకీదారు గేటు తీసి పరుగ తియ్యడమూ, తన్నబడిన కాలు బంతిల రామన్న ఎగిరి నిల్చోడమూ ఒకేసారి జరిగేయి

బస్సులోంచి నలభై అయిదేళ్ల మధ వయస్కుడూ, అతడి వెనుక ఒక ఫైల పట్టుకొని ఒక డవాలా బంట్రోతూ దిగేరు "సెలవు బాబూ!" అని నమస్కరించి డ్రయివర్ బస్సు గేరు మార్చి లాగించేడు.

"దండాలు దొరా .. దండాలు దొరా!" అని చేతులు నులుపుకుంటూ చౌకీదార స్వాగతం చెప్పేడు.



జరిగేయికదా, వెంకన్నా! మరో రౌండు కాఫీ అందరికీ ఇయ్యి!'' అంటూ ఈ సదుపాయాలలో తన వంతు ఉన్నట్టు హింటిచ్చేడు ఓబులయ్య.

నూకరాజు కళ్లు తేరమోడ్చి, చిరునవ్వు నవ్వేడు. దాని అర్థం ఇది. ''తెలుసున్లేవోయి నీ సంగతి! ఇక్కడ నీవాళ్లే వీధిలో ఉన్నారో... రాత్రి ఎక్కడున్నావో అన్నీ నాచారులవల్ల నాకు తెలుస్తూనే ఉన్నాయి.'' నవ్వగానే, ముందు పన్నొకటి ఊడిందని తెలుస్తోంది. పోయిన పన్నుకి మారుగా ఒక బంగారు పన్ను వచ్చి వెలిసింది. ఆ పన్ను పోయిన వైనం గుర్తించి చిత్రవిచిత్రమైన కథలు ప్రచారంలో ఉన్నాయి. కొరగానివాడికి ముఖ్యమైన అంగాల కొరత ఏర్పడ్డా ఎవరూ గమనించరు... కాని మేల్వాదలకి తుమ్ము వచ్చినా ఊరల్లా గమనిస్తుంది. అతడి దుఃఖం ఊరందరికీ దుఃఖమే. అతడు కోపగిస్తే ఊరల్లా వణుకుతుంది. పన్ను గురించి ప్రచారంలో ఉన్న కథలు రెండూ శృంగారపరమైనవే. పెద్దల గాథలు రసవత్తరంగానే చెప్పుకోడం పిన్నలకి ఆనందం. నీకు పవరూ, పరపతీ, పైసా ఉంటే ఉండొచ్చుగాక — కాని ఆడదాని ముందు నువ్వు లొటలొటే, అనుకొని ఒక సమానత్వాన్ని సాధించగలుగుతాడు మానసికంగా.

మొదటి కథ: బంట్రోతు వెంకన్న పెళ్లాం రంగికీ, దొరకీ లంకె ఉంది. వెంకన్న, నెలకి రెండు వారాలు ఆఫీసులో కాపలాగా పడుకుందుకి రాత్రుళ్లు పోగా, అతడి స్థానాన్ని ఇంటిదగ్గర దొర ఆక్రమిస్తాడు. ఇంటిదగ్గర ఏదో సాకు చెప్తాడు. వెంకడి కది తెలుసు. ఆడారి మొగడు, ముసలి సరసుడితోనూ విసుగెత్తిన రంగి ఒక వస్తాదుని పట్టింది. వాడికి అదంటే మక్కువ. ఇంకోపైవాడిని అది చూస్తే అసూయ. ఒకనాటి రాత్రి అనుకోకుండా ఊడిపడి తలుపు కొట్టేడు. తెరవకపోతే ఒక తాపుతన్ని ఊడగొట్టేడు. మంచి రసపట్టులో వున్న దొర సగం బట్టలతో పెరట్లోంచి దవుడు తీసేడు. వస్తాదు యిద్దరినీ ఉతికేసేడని వినికిడి (ఆ చీకట్లో). వాడే ఆ పన్ను ఊడకొట్టేడుట. కాదు, పెరట్లో పడి ఊడకొట్టుకున్నాడంటారు కొందరు.

రెండో కథ: పెళ్లాం అంటే దొరకి అమిత భయం. ఒకప్పుడామె ఒక వెలుగు వెలిగించినా, ఇప్పుడామెకి మొగుడు ఖరీదైన స్వంత వస్తువు. వస్తాదుకి బదులు ఆమే వచ్చి తలుపు కొట్టిందిట. ఆమె గొంతు వినగానే నూకరాజు చీకట్లోకి పరుగు తియ్యగా ఆమె అతడిని వెంటపెట్టింది. ఇంటికి చేరుకున్నాక పెద్ద రసాభాసా జరిగింది. ఆమే ఆ పన్ను ఊడకొట్టిందిట.

ఈ రెండు కథలలోనూ మొదటి కథే శ్రోతలకిష్టం. రంగి సరసత గురించి చెప్పుకుందుకి ఎంతో మసాలా వుందందులో. దొరగారి రసికత ఓబులయ్యకి తెలీనిదికాదు. అందుకే నర్మగర్భంగా అన్నాడు ... ''అయ్యా! రాత్రికి మీరు యిక్కడ వుండిపోవాలి! ... తప్పదు! మంచి సినీమా నడుస్తోంది!''

దొరల పలుకులలో ఛెళుకులు చూసే అనుభవం లేని కుర్ర ఆర్. ఐ. ''అవును సార్! పిక్చరు చాలా మంచిది. శతదినోత్సవం జరుపుకుంటుంది!'' అని వంతపాడేడు.

''హీరోయిన్ ఎవరు?'' నూకరాజు ప్రశ్నించగా, దానికీ రెండర్థాలున్నాయని తెలియని ఆర్. ఐ. ''వాణిశ్రీ సార్!'' అన్నాడు. నూకరాజు పెదవి విరవడం గమనించి, ''చాలా చక్కగా నటించింది సార్!'' అన్నాడు. ''కొత్తముఖాలు రావాలయ్యా!'' అని దొర ఓబులయ్యవేపు చూడగా...

''రాకేమండి! సైడ్ హీరోయిన్‌గా అంటే సైడ్ హీరోకి జంటగా, ఒక అమ్మాయి వేసింది బాబూ! ఒక ఊపు ఊపేసిందనుకోండి! ఏం ఏక్షనేం ఏక్షను! ఆ కళ్లలోనే వుంది సార్ కులుకంతా!''

ఆర్. ఐ. కి ఆ సైడ్ హీరోయిన్ నటన సుతరామూ యిష్టంలేకపోయింది. వెకిలిచేష్టలూ అదీనీ. నటనలో వైవిధ్యం లేదు. ఈ ఓబులయ్య దొరని ఎందుకనో వుంచుదామని చూస్తున్నాడు, ఇతగాడు రాత్రి ఇక్కడ మకాంవేస్తే తన చేతిది ఒక పచ్చనోటు ఆరిపోతుంది. ఈ ఓబులయ్య బుడ్డి ఖరీదు అరవైయ్యా పెట్టుకుంటే, డిన్నరుకి సరంజామా తనేదో తంటాలుపడతాడు. రేపు ఉదయం బ్రేక్‌ఫాస్టు! తను దొరగారి ఉపవాసాన్ని విరిచేసరికి తన నడుం విరుగుతుంది. జపాన్ నైలక్స్ చీరకోసం పెళ్లాని కిద్దామనుకున్న డబ్బు యీయనగారి రాత్రి సరదాకి ఆరిపోయేటట్టుంది. ''ఏమో ఏం చేస్తారో నాకు తెలీదు. నాకు కావల్సింది ఫారిన్ చీర!'' అంది ఇరవైయేళ్లు నిండని టీనేడ్జి భార్య. ఆ ఆజ్ఞని ఉల్లంఘించడం ఎవరి తరం? కాని దొరగారి దయవల్ల తప్పేటట్టు లేదు.

''అయితే మీరు వుంటారన్నమాటేనా?'' ఓబులయ్య ఆశగా చూసేడు.

''చెప్పలేనయ్యా! మా ఆవిడ తాలూకా బంధువులు రేపు ముఖలింగాన్ని దర్శిస్తామంటున్నారు ... నే వెళ్లకపోతే గృహలక్ష్మి, కనకదుర్గ అవుతుంది!'' అని జోక్ వెయ్యగా అందరూ పగలబడి నవ్వేరు.

ప్రభుత్వం తనకిచ్చిన కాలాన్ని యీవిధంగా సద్వినియోగపరుస్తూ, ప్రజా కార్యాచరణ చేస్తూ, మధ్య మధ్య ఫైలు తిరగేసి ఆర్. ఐ. ని ఏదో ప్రశ్నలువేస్తూ కాగితంమీద రాసుకుంటూ కచేరీ జరుపసాగారు నూకరాజుగారు. ఆ కాగితాలమీదనున్న ఆర్. ఐ. రిపోర్టుమీద దొరగారు సంతకం పెట్టగానే అది ఆర్డరయిపోతుంది.

కాగితంమీద సంతకం పెట్టగానే తత్సంబంధమైన ఈగ, బెల్లం పట్టుక ఎగిరిపోతుంది. ఆ మనిషి ఉన్నా, మరి తన జోకులకి నవ్వడు. తన ముఖం మరి అందంగా అగుపడదు. అందువల్ల ఏ కాగితం మీద ఏ సమయంలో సంతకం పెట్టాలో నూకరాజుకి తెలుసు. ఒక టాపిక్‌లోంచి మరో టాపిక్‌లోకి కుప్పిగెంతులు వేస్తూ చదరంగంలోని పావులని తన కంట్రోల్‌లో ఉంచుకుంటున్నాడు. రాత్రికి ఇక్కడుంటే రేపు బస్సులో కూర్చున్నాక, సభికులందరూ చుట్టూ ఉండగా, ప్రజలు చోద్యాన్ని చూస్తూ ఉండగా సంతకాలు పెట్టి, ''పోనీవోయ్!'' అని అతడు అనడమేమిటి బస్సు వేగాన్ని పుంజుకుంటుంది. తన చుట్టు ఉన్న ఈగలకి ఎవరి కెంత బెల్లం ఇవ్వడమో, లేదా ఖారంపులమడమో మనస్సులో అతడు ఒక 'నిర్ణయాని కిప్పుడు రాడు. ఈ క్షణమున్న అనుగ్రహం మరుక్షణం ఆగ్రహంగా మారవచ్చు, సంభాషణాక్రమంలో, అది ఆ ఈగల ప్రవర్తననిబట్టి ఉంటుంది.


పాతికేళ్ల ఉద్యోగానుభవంలో నూకరాజు ఎన్నో సత్యాలని తెలుసుకున్నాడు. వాటిలో కొన్ని మచ్చుకి ఇక్కడ చెప్పొచ్చు అతడు మనస్సులో అనుకున్న భాషలో.

1. వీరంతా నా చుట్టూ నాట్యం చేస్తూ ప్రేమచూపులు చూస్తూ, తీపి కబుర్లు చెప్తున్నది నా అందం చూసికాదు. నా దగ్గర వారికి పనికొచ్చే పవరుంది కాబట్టే మూగేరు... అలా ప్రవర్తిస్తున్నారు.

2. ఈ దరఖాస్తులలో వీళ్లు రాసినవి అన్నీ పచ్చి అబద్ధాలు. ఎవడూ నిజాన్ని కాగితంమీద సిరాతో రాయడు. నా సంతకం చేయించి నల్లటి అబద్ధాలని, స్వచ్ఛమైన నిజాలుగా మార్చుకుందుకి వీరంతా నా అడుగులకి మడుగు లొత్తుతున్నారు.

3. వీరు ఇప్పుడు చెప్పే ప్రతి మాటకీ, వారు మనస్సులో అనుకున్నది వ్యతిరేకమైన మాట.

(29వ పేజీ చూడండి)



# డాక్టర్ సలహాలు

**— డా॥ కె. వెంకటేశ్వరరావు**

టి ఎస్ ఆర్ — గుత్తి

ఆరు నెలల క్రిందట మావారికి మెడక్రింద శోభిలాంటి మచ్చలు బూడిదరంగులో మొదలయినవి క్రమంగా అవి మెడ అంతా అల్లుకుపోతున్నాయి ఇవి వళ్లంతా వస్తాయేమోనని భయముగా వున్నది దీనికి ఏమిచెయ్యాలి ?

★ ఇలా తెల్లటి మచ్చలకి ఆయుర్వేద శాస్త్ర రీత్యా, కేంద్రీయ జాతీయ — వైద్య విధానాల అనుసంధాన సంస్థ (సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ రిసెర్చ్ ఇన్ ఇండియన్ మెడిసిన్ — న్యూఢిల్లీ) వారిచే దేశంలో కొన్ని కేంద్రాలలో నమ్మతగిన మందుని వాడుతున్నారు ఫలితాలుకూడ నేను స్వయాన చూశాను గనుక నమ్మకంగా బాగున్నవనే చెప్పాలి

మద్రాసులో పై సంస్థ నిర్వాహకంలో వున్న కేంద్రం పేరు — విలాసం

డా లక్ష్మీపతి యూనిట్, (ఫర్ రిసెర్చ్ ఇన్ ఇండియన్ మెడిసిన్, సి సి ఆర్ ఇ ఎం హెచ్)

ది వాలంటరీ హెల్త్ సర్వీసెస్, మెడికల్ సెంటర్, అడయారు, మద్రాసు 600020

ఈ కేంద్రం పనిచేసే కాలం—ఉదయం 10గం నుంచి సాయంత్రం 5 గం ల వరకు ఆదివారాలు, కేంద్ర ప్రభుత్వ శెలవురోజులు మినహా పై విధంగా తెల్లని శోభిమచ్చలు నిరంతరంగా వున్నవారికి — ఇదే సమాధానం అని, దీనిని గురించి యిక ఉత్తరాలు వ్రాయవద్దని, ప్రతి ఒక్కరికీ వ్రాయలేనందుకు క్షమించమనీ విన్నవించుకొంటున్నాను

డి ఎల్ — విశాఖపట్నం

నాకు 4 సం ల క్రితం నుండి రోజూ గట్టిగా నాలుగుసార్లు విరేచనము అవుతుంది కొద్దిగా ఖంగారు, భయమూవేస్తే వెంటనే రెండు మూడు సార్లు విరేచనాలు అవుతాయి 4 ఏళ్ల క్రితం "బేరియం మీల్ ఎక్సరే" తీయించుకున్నాను ఏమీ లేదన్నారు

★ "ఇంటస్టైనల్ హర్రీ" అనే దానివలన గాని, "అనొరెక్సియా నెర్వోసా" అనే "రోగం" వల్ల గాని, థైరాయిడ్ గ్రంధి ఎక్కువగా పని చేయటంవల్ల గాని (థైరో టాక్సికోసిస్) యిలా ఎలుమార్లు మలవిసర్జన జరుగవచ్చును భయానక కారణాలవల్ల ఏర్పడేదానికి పైన వ్రాసిన మొదట రెండూ ముఖ్య కారణాలు దాదాపు ఇవి మానసిక ఆందోళనను తెలియచేస్తాయి జీర్ణకోశంలో ఏమీ మార్పు లేకపోవడం ఈ రెండు రోగాలకీ ప్రత్యేకమే! ఆహారంలో కారం, పులుపు తగ్గించండి క్రమ క్రమంగా స్వయంకృషితో పలుమార్లు మలవిసర్జన చేయటాన్ని, త్రోసిపుచ్చటానికి ప్రయత్నిస్తే మంచిది,

పి ఎమ్ - విడుపులపాడు

కొంతమందికి కొన్ని ఇంజక్షన్‌లు చేస్తే చేసినచోట గడ్డలు కడతాయి ఎందువల్ల ? లోపం మందుదా ? రోగి శరీర తత్వమా ? లేక మందు యివ్వబడిన విధంలో తేడావల్లనా ?

★ ఇంజక్షన్లు చేసినచోట గడ్డలు గా ఏర్పడటం - వాడబడిన మందుమీద ముఖ్యంగా ఆధారపడి వుంటుంది కాని మీరే వ్రాసినట్లుగా మిగతా రెండు కారణాలు కూడా కొంతవరకు కారణాలవటం సహజంగా జరిగేదే కాని ఒక విషయం ముందుగా గుర్తుంచుకోవాలి ఎవరూ కూడా కావాలని క్రొత్తగా యేదో రోగాన్ని తీసుకు వస్తారని అనుకోవటం పొరపాటు ఇంజక్షన్లు యివ్వగానే ఆచోట బాగా రుద్దటం, వాపు ఏర్పడితే వెనువెంటనే వేడినీళ్ల కాపుపెట్టడం చాలా అవసరం

ఎస్ ఎస్ ఆర్ — కర్నూలు

'బోన్ కాన్సర్' అంటే ఏమిటి ? అది ఎలా వస్తుంది ? దాని లక్షణాలు ఏమిటి ? వ్యాధి ప్రధమ దశలోనే వున్నచో పూర్తిగా నివారణ చెయ్యవచ్చునా ?

★ సాధారణంగా "కేన్సర్" అంటే పుట్టకురుపు లని అర్ధంకాబట్టి ఎముకలలో ఈ కురుపు ఏర్పడటం - మీరు వ్రాసిన బోన్ కేన్సర్ అవుతుంది ఎముకలు మొదలయిన కొన్ని శరీర భాగాలలో ఏర్పడే కేన్సర్‌ని "సార్కోమా" అని వైద్య శాస్త్రంలో వ్యవహరింపబడుతుంది వాపు, నెప్పి, నెత్తురు కారటం, నడవలేకపోవటం లేక పని చేయలేకపోవటం (బాధింపబడిన భాగాన్నిబట్టి) యీ ఎముకలకి వచ్చే "సార్కోమా" లక్షణాలు

ఏ విధమైన కేన్సర్ అయినా, ఎంత త్వరగా కనుగొని వైద్యం చేయటం జరిగితే అంత ఎక్కువ కాలం జీవించడం జరుగుతుంది ఒకవేళ వైద్యం చేయడంవల్ల అంగిలోపం (తీసివేయటంవల్ల) ఏర్పడినా, మిగిలిన భాగాలని, ఉపయోగపరచుకో గలగటం వల్ల ఉపయోగకరంగా జీవనం గడపగలుగుతారు పూర్తిగా నివారణ జరుగుతుందని, నిశ్చయంగా చెప్పటం, ప్రస్తుత విజ్ఞానందృష్ట్యా చాలా కష్టం

---

4 రేపు నేను ఈ సీటు వదిలిపెడితే, "అయ్యా! నూకరాజుగారూ, కులాసానా ?" అనన్నా ఎవడూ అడగడు

5 ఇక్కడ బంధువులూ, మిత్రులూ, ఇతరులూ అన్న బేధాలు ఉండవు అందరూ ఒకటే ఈ పవరు ఉన్నంత కాలం అందరూ ఏదో ఒక స్వలాభం కోసమే చుట్టూ చేరతారు

6 రేపు ఎవడన్నా ఒక చిన్న రాయి నామీద విసిరినట్టయినా, నేను సాధువులా ఉండిపోయినట్టయినా, అందరూ బండరాళ్లే విసరుతారు

7 నా మంచీ, నా ఉద్యోగపు భద్రతా, నా పురోభివృద్ధి మొటట చూసుకున్నాకనే మరెవడి కన్నా మేలు చేసేది

ఈ మూల సూత్రాలని నూకరాజు ఆకళింపు జేసుకున్నాడు ఏ ఎండకా గొడుగు పట్టగలడు భరతనాట్యం చేస్తూ దశావతారాలు ఎత్తగలడు అందుకే గుమస్తాగా చేరినా, ఈ పొజిషన్‌కి రాగలిగేడు

సూర్యుడు ఏనాడయో పెరటివేపు దిగి, "ఇంక ఇంటికి పోతాను శెలవా పిల్లలూ ?" అని అడుగుతున్నాడు చూడకు చూడకు, అని మబ్బులు అడ్డొస్తున్నాయి మేం చూస్తాం అని కాకులు తక్కిన మిత్రులని పిలుచుకవచ్చి కిందని ఏమన్నా పొరపాటున రాల్చరా అన్న ఆశతో చింతచెట్టుమీద మూగేయి

## కొలువు

(23వ పేజీ తరువాయి)

"ఎవడోయి యీ రాజయ్య ? రాజుకి అయ్య అయినాకూడా యితడికి వచ్చిన ఆపదేమిటి ?" అని ఒక విట్టు విట్టేరు దొరగారు ఆ విట్టు ఎన్నో చిన్నసైజు బాంబుల్లా ప్రేలింది పకపకల శబ్దం తగ్గేక వెంకన్న వెళ్లి ఒక గావుకేక వేసేడు "రాజయ్యా !"

ఆ పిలుపు వినడమేమిటి రాజయ్య అనబడే వ్యక్తి క్రిందనున్న లఖరి వర్గంలోంచి ముందుకు వచ్చి "దండాలు బాబు ! నేనే రాజయ్యని !" అని నమస్కారం చేసేడు వాడు నేంమీద సాష్టాంగ పడలేదు ధైర్యంగా నిలబడ్డాడు

"నీదే వూరు ?" దొరగా రడిగేరు "ముఖలింగం బాబూ !" "ముఖలింగమా ? రేపు మేం అక్కడికి వెళ్లబోతున్నాం ఈశ్వర దర్శనానికి !" "దయచేయండి దొరా ! ఎంతేళ కొస్తారో సెప్తే తమ సేవ జేసుకుంటాను !" దొరగారు ప్రసన్నులై "ఏమిటి నీ కష్టం ?" అనడిగేరు

రాజయ్య చెప్పేడు తన పొలాన్ని పెద్ద రైతు ఎలా కాజేద్దామని చూస్తున్నాడో, రాజయ్య తండ్రికి అప్పు యిచ్చిన డబ్బుకి చెల్లుకింద అసలు తన అయ్య ఏ అప్పు ఎప్పుడూ చెయ్యలేదు రాజయ్య చెప్తున్నాడేకాని దొరగారి దృష్టి ఇటు లేదు దొరగారు ఒక సిగరెట్టు ముట్టించి పొగ వదుల్తూ ప్రక్కనున్న వారితో చిరునవ్వుతో సంభాషిస్తున్నారు రాజయ్య చెప్పడం పూర్తయింది "ఏమంటావయ్యా ఆర్ ఐ ?" అని చూసేరు తాసిల్దారుగారు

"గ్రామ కరణం రికార్డునుబట్టి ఆ భూమిని రాజయ్య తండ్రి, తిమ్మయ్యకి తణకా పెట్టినట్టు తెలుస్తోందండి రాజయ్య తండ్రి వెయ్యిరూపాయలు అప్పు తీసుకున్నట్టు తిమ్మయ్య కాగితాలు చూపుతున్నాడు వేలిముద్రే ననుకోండి దాని మీద వడ్డీతో కలిసి ఐదెకరాల ఖరీదుకి సరిపోతుంది ఆ రోజులలో వెయ్యి యీ రోజులలో ఐదు వేలంటాడు తిమ్మయ్య, పొలం ఖరీదెక్కువయిందండీ"

"ఆ ఏలిముద్ర నా అయ్యదికాదు దొరా !" రాజయ్య అడ్డొచ్చేడు

"నీ అయ్య వేలిముద్ర నకలు నీదగ్గరుందా ?"

"నేదు దొరా ! నా మనస్సే సాచ్చికం ! ఆకాశం, బూమీ సాచ్చికం ఆ బూమి నాది అబద్దం సాచ్చికం పుట్టించి తిమ్మయ్యా భూమి తీసుకోవాలని సూత్తున్నాడు తమరే కాపాడాల !" యీసారి రాజయ్య ధైర్యం పూర్తిగా సడలగా, నిటారుగా వున్నవాడు కుంగిపోయి, ముందుకి వెళ్లి దొర కాళ్లమీద పడ్డాడు [ ఇంకా వుంది ]

# కొలుపు

## మంథా వేంకట రమణారావు

*(గత సంచిక తరువాయి)*

నూకరాజు, అర్ధమయినట్టు తల తాటించేడు,

చిన్నచేపని పెద్దచేప మింగడం, పులిపిల్లని పులే తినడం ఈనాటి సంగతి కాదు. యుగ యుగాల నించీ వస్తోందని అతడికి తెలుసు చిన్నవాడిని పెద్ద వాడు ఏదో ఒక నెపంతో కాజేయటం జరుగుతోంది. వరాలన్న నెపంతో, కైక, రాముడ్ని అడవులకి తరిమింది కొడుక్కి రాజ్యం కట్టపెడదామని భర్త ప్రాణాపాయాన్ని కూడా లెక్కచెయ్యలేదు జూదం లన్న నెపంతో బోల్తా కొట్టించి అన్నలని అడవులకి పంపేడు రాజ్య కాంక్షతో రారాజు ధర్మప్రకారం నడుస్తొన్నవాడిని, ధర్మం అంటే భయం లేనివాడు బాధిస్తూనే ఉన్నాడు ధర్మపరులు ఎక్కువే అయినా, ధర్మానికి కట్టుబడి, చిన్న వర్గపువారి అత్యాచారాలకి తలొగ్గుతున్నారు ఈ లోపాన్ని సరిదిద్దే శక్తి తన ఒక్కడిదగ్గరా లేదు ఈ రాజయ్య భూమి రాజయ్య కిప్పించే శక్తి తన వగ్గర లేదు రాజయ్య భూమిని కాజేసే శక్తి, కరణం రికార్డుకీ, తిమ్మన్న సాక్ష్యానికీ ఉంది ఆ సాక్ష్యం అబద్ధం అనగలిగే ధైర్యం తనకుందా ? ధైర్యమయితే ఉంది కాని కొన్ని నియమాలు, చట్టాలు, ఋజువుల వలలలో ఇరుక్కున్న నిజం, వాటి ఆధారంతోనే బైటకు రావాలి తప్ప తను అన్న మాటలవల్ల రాదు తను రాజయ్య పక్షం పలికినా తిమ్మరాజు కోర్టుకి వెళ్లకమానడు అక్కడ సాక్షీలూ, రుజువులూ చూపుతాడు రాజయ్యేం చూపుతాడు ? తప్పు చేదాం అనుకున్నవాడెప్పుడూ సాక్షీన్నీ, రుజువులనీ పకడ్బందీగా ఉంచుకుంటాడు న్యాయంగా పోయే వాడు మనసునే నమ్ముకుంటాడు కోర్టుకి కావ ల్సింది మంచి మనస్సు కాదు మంచి సాక్ష్యం !

"సరే ! రేపు అక్కడి కొచ్చినప్పుడు నీ సంగతి విచారిస్తాం తిమ్మరాజుతో మాట్లాడతాం !"

"ధర్మ పెబువులు ! తమరే రచ్చించాలి !" రాజయ్య కళ్లు ఒత్తుకుని అక్కడనించి పోయేడు

ఈ దృశ్యాన్ని చూసిన సింహాద్రి మనసుని భయం ఆవహించింది ఆ వరండామీద కూర్చున్న పొట్టిమనిషిలో ఇదివరకు తను చూడని శక్తి ఏదో కనిపించసాగింది కత్తులూ, తుపాకులూ లేకుండా మనిషి కింత బలం ఉంటుందా అని ఆశ్చర్యం వేసింది తను చదువుకొని, పెద్ద అయ్యేక దొరలా గవ్వారి అప్పుడు అయ్య, రాజయ్య ఎవరి కాళ్లమీదా పడక్కర్లేదు "నేను ఇసుకూల్లో సేరిపోతా నయ్యా !" అన్నాడు సింహాద్రి

కొడుకు మాటలు విని ఆశ్చర్యపోయేడు రామన్న "యిపుడేలరా సదువు గేపకం ఒచ్చినాది ?"

"నే సదువుకొని దొరనాగవుతాను అప్పుడు ఎవ్వడూ నిన్నేటీ అన్లేడు !"

రామన్న ఉలికిపడ్డాడు యెంత పెద్దాలోచన పిడికి ? తన కులంలో చదువుకుంటా నన్నవాడు లేడు స్కూల్లో చేరినా మూడు నాలుగు క్లాసులో సరి పదేళ్లు రాగానే పొలం పనీ, కూలీ నాలీ, కుటుంబంలో అందరూ పని చెయ్యందీ దినం గడవదు సింహాద్రిని స్కూల్లో ఎలా వెయ్యడం చిన్న బుగతేమో భూమి ఒదిలి పొమ్మంటున్నాడు "బుగతనీ, భూమినీ నమ్ముకోరా !" అని తాత అనేవాడు కాని బుగతే తన కడుపు కొడదామని చూస్తున్నాడు తాత కేం తెల్సు ప్రపెంచం సంగతి "దొర కొడుకు దొర, డబ్బున్నోడి కొడుకు డబ్బున్నోడు అవగలడు ఆళ్లు సదువుకోగలరు నాలాటి సదువులేని, డబ్బు లేనోడి బొట్టెడు ఏటవగల్డు ? తాతా, అయ్యా జేసినట్టే, బుగతల కింద కంబారిగిరీ సేద్దామన్నా అదీ కాకుండా ఉంది పండించిందాన్లో మూడొంతులు బుగతొట్టక పోతాడు ఇంక మిగిలిందేపాటి ? అదమ్మితే ఏపాటొస్తాది ? ఉంటే తినడం, నేపోతే పస్తు లుండడం " అనుకున్నాడు రామన్న

ఒక రోజు గుడిదగ్గర హరికధ అవుతూఉంటే రామన్న విన్నాడు దూరంగా నిల్చొని దగ్గరికి వెళ్ల డానికి వీలులేదు తన గాలి తగుల్తే దొరలూ, బుగతలూ కూకలేస్తారు గుడిలో దేవుడెట్టా గుంటడో యెప్పుడూ వాడు చూడలేదు దేవుడు మనసులోనే ఉంటాడ్రా అని తాతనేవాడు "అందుకే నీ పేరు రామన్నని ఎట్టినాము !" హరిదాసు, మెడలో దండలతో దేవుడిలా అగుపడ్డాడు రామాయణం రాసిన వాల్మీకి గురించి చెప్పేడు వాల్మీకి తన కులంవోడేనంట. జంతువుల్ని సంపే వోడు అటువొంటోడు తపస్సు జేసి, ముసయిపోయి, రామాయణం రాసినాడంట

పుట్టడం యే కులమైతేనేం, మనసుబట్టి కులం మారిపోతాదంట యిస్వామిత్రుడు తపస్సు జేసి బేమ్మడయిపోనాడంట "త్రేతాయుగంలో ఎప్పుడో చేసే పనులబట్టి కులం ఏర్పడింది చదువు కుని మంచి పనులు చేసినవాడు బ్రాహ్మడు చదువు కున్నా, బ్రాహ్మడై పుట్టినా, చెడ్డపనులు చేసిన వాడు బ్రాహ్మడు కాడు ." అంటూ హరిదాసు చెప్తే ఎంతో ధైర్యమొచ్చింది రామన్నకి

> ***జరిగిన కధ 2:*** **తాత** తండ్రుల కాలం నుంచి తన పొలం సాగుచేస్తున్న రామన్నను పొలం విడిచిపెట్టమంటాడు బుగత బుగత ఫిర్యాదుపై తాసిల్దారు నుంచి పిలుపు రాగా కొడుకు సింహాద్రితో వెళతాడు రామన్న తన కులంవాళ్లని అందరూ ఎందుకిలా చిన్నచూపు చూస్తారో అర్థం చేసుకోలేకపోతుంది సింహాద్రి చిన్న వయసు అధికారం వున్నంతవరకే తనకీ, తన మాటకీ విలువనే నగ్నసత్యం గ్రహించిన తహసిల్దారు నూకరాజు ముందు తను ఆ తర్వాతే మిగిలిన వారు అనే సూత్రం పాటిస్తుంటాడు

కాని కథ అయిపోయేక తనకే ఆశా కనిపించ లేదు తన కొడుకు చదువుకొని దొరయినా, కులం ముద్ర పోతదా ? పెద్దకులంవోడు ఎన్ని తప్పలు జేసినా ఆడి కులం ఆడికి పోతదా ? ఆడి మరియాద ఆడికుండనే ఉంటది బుగతల్లాటి దొరలు వొంద లేసి ఎకరాల భూములు కొనేసి, తాతల దగ్గర కాడ్నించి తన కులంవోళ్లసేత కంబారిగిరీ సేయించి మారాజుల్లా ఉంటే, "భూమి దొరలక్కాపోతే. నీ కుంటదా ?" అని అందరూ పదం పాడతారు బుగతమ్మని, బుగత బాధలెట్టి సంపేసినా యెపుడూ ఏటీ అన్లేదు ఆ బాబు రెండో పెళ్లి జేసుకుంటే సూడ్డాని కందరూ ఎల్లి 'మాబాగా జేసినావ్' అని మెచ్చుకున్నారు సచ్చిపోయిన బుగతమ్మ గురించెవ డేడిసినాడు ? సింవాద్రిగాడు సదువులు సదివి దొరైనా, అందరూ ఆడ్ని జూసి జడవొచ్చునుగాని, ఆడ్ని కులంలో తక్కువోడిలాగే జూత్తారు ఆడికే దొరా, ఆడి బొట్టెనిచ్చి పెళ్లి జరిపిస్తడా ? ఆడి యింట్లోని దేవుడింట్లోకి రానిస్తడా ? అంతెందుకు ? బ్లాకోళ్లు తవ్వించిన నూతికాడ నీల్లు తన బారియని తోడుకోనివ్వరు కంపు సెరువు నీరే తనకి దిక్కు యిప్పుడు మాటలు సెప్పగానే కులం ఏర్పైపోతే, సదివీగానే కులం మారిపోతే, తన బతుకిట్టా ఉండేదా ? పంతులు తన బొట్టెడ్ని ఆడి ఇస్కూ లులో సేర్చుకోడేల ? ఈ ప్రశ్నలన్నీ రామన్న మనస్సులో తల ఎత్తేవి మళ్లా "ఎలలు దించుకొనేవి, జవాబులు దొరకక !

### 3

వరండామీదా, క్రిందా జనం తగ్గినట్టే తగ్గి మళ్లా ఎక్కువవుతూనే ఉన్నారు

రాత్రికి ఉండేదీ లేనిదీ నూకరాజు తేల్చి చెప్ప లేదు అందరినీ అతను సస్పెన్సులో పెట్టేడు సస్పెన్సేపోతే అందరూ పుస్తకం మూసేస్తారు ఆఖరికి అతడి దృష్టి ఓబులయ్యమీద పడింది ఒక కాగితం తిరగవేస్తూ "ఇదుగో ! ఇది మీ కాగితంలానే ఉందే ? మీ వ్యవహారం కాస్త చెవిని వెయ్యండి !" క్రీగంట కాగితాన్ని చూసి, అదే చూపుని ఓబులయ్య మీదికి విసిరేరు

ఆ చూపుకి జవాబుగా ఓబులయ్య చిరునవ్వు నవ్వేడు దాని భావం నూకరాజుకి తెలుసు పెద్దల చిరునవ్వులకీ, నవ్వులకీ వేరు వేరు అర్థాలున్నాయి పకపకా నవ్వులె ఎన్నో అర్థాలున్నాయి సందర్భాను సారంగా ఆ నవ్వుల సద్దులో బాకు తీసిన కదలిక, పొడచిన శబ్దం, పొడవబడినవాడి కేక వినిపించవు పరొకసారి పెద్దవాడి నవ్వుకి ప్రతిధ్వని మాత్రమే, అంత పెద్ద—కాని వాడి నవ్వు "చూడు నీకెలా కాకా పడుతున్నానో, ఇందుకు నువ్వు మరి ఏం ఇస్తావో ?" చిరునవ్వు నవ్వుతూ కళ్లు **ము**డుస్తే ఒక అర్థం ముడవకపోతే మరొక అర్థం ఈ అర్థాలన్నీ దొరలయినవారి నిఘంటువులలో ఉన్నాయి వారికా అర్థాలు కొట్టిన పిండి అక్కడ కుర్చీలలో కూర్చున్నవారందరూ ఆ హావభావాలలో, అర్థగుంభిత హాసాలలో ఆరితేరిన నిపుణులు బతికున్నవాడిని పొడవకుండానే చంపగలనేర్పు, చచ్చినవాడ్ని బతికించే శక్తి ఆ నవ్వులకుంది

నిఘంటువులో వెతికితే ఓబులయ్య ఈ సందర్భంలో నవ్విన చిరునవ్వుయొక్క అర్థం ఇది... ''ఆఁ... మీకు తెలీని వ్యవహారమా నాది ? ఏదో సరదా కదుపుతున్నారు కాని ! నా కేసు క్షుణ్ణంగా పరిశీలించడం, మీ మనస్సులో నాకు అనుకూలంగా ఆర్డర్లు వెయ్యడం అయిపోయినట్టు నాకు తెలీదను కున్నారా? నన్ను సస్పెన్స్‌లో పెడదామని మీ ఊహ! తమకి అందవలసినవన్నీ ఇంకా అందలేదని రిమైండరా ఇది? రాత్రికుంటే నూతన నటిని పరిచయం చేస్తాను. చాలా మంచి ఫిగరు !''

''మీనోటంట చెప్తే వినాలని ఉంది !'' ఆ మాట అంటూ చింతచెట్టుక్రింద నిలబడ్డ రామన్న కేసీ, సింహాద్రికేసీ సాలోచనగా కళ్లలో సానుభూతి నింపి దొరగారు చూసేసరికి, ఓబులయ్య ఆ చూపుని వెంబడించి ''ఔరా !'' అనుక్కొని నోరు విప్పేడు ''మీకు తెలీనిదేముంది ? నా అర్జీలో అంతా రాసేను. ఆర్. ఐ. గారి రికమండేషను కూడా ఉంది'' అంటూ వజ్రపురాళ్ల ఉంగరాలు మెరిసేలా చెయ్యి గాలిలో ఊపేడు, ఆ మెరుపుచూసి తగ్గుతాడని

కాని తగ్గలేదు తాసిల్దారు. ''ఆర్. ఐ. రాసిన దాన్నిబట్టి ఈ రామన్నా, వాడి తండ్రీ, వాడి తాతా అందరూ మీ భూముల్ని సాగుచేసుకుంటూ వచ్చేరని తేలుతోంది.'' ఆర్ ఐ రాసినదాన్ని మెలికలు తిప్పేడు నూకరాజు

ఓబులయ్య ఉలికిపడ్డాడు. హమ్మయ్య ! ఇదేమిటీ సరసం? ప్రమాదించేలా ఉందే వ్యవహారం? ఇలా జరగొచ్చనీ, పొట్టి ముండాకొడుకుని నమ్మ లేమనీ, తన దగ్గరి బంధువైన అహోబలరావుచేత చెప్పనూ చెప్పించేడే ? 'అహా ! ఎంత బలం !' అని ముక్కుమీద వేలువేసుకుంటారు లోకులు కాకులలా కూస్తూ అతడి గుణగణాలు. క్రిమినల్ లాలో అతడి పేరు ముందు చెప్పేకే తక్కినవాళ్ల వస్తారు జిల్లా జడ్జీ పోస్టు ఇస్తామండీ అంటే''నో ! థాంక్స్ !'' అనగలిగిన బలసాలి కలక్టర్ మొదలు, చిన్న తరహా బ్లాకాఫీసరు వరకు అతడి చెలిమి లేనిదీ మనజాలరు తెల్లదొరల కాలంలో వారితో స్కాచ్ సేవించేడు నల్లదొరల కాలంలో వీరితో ఏబ్రేండన్నా కాదనడు వారితో బాల్‌రూమ్ డాన్సులు చేసేరోజులు పోతే వీరితో దేశవాళీ రాక్ ఎండ్ రోల్ చెయ్యడం నేర్చు కున్నాడు దొరల కాలంలో విశాఖలో ఉండేవాడు ఇప్పుడు 'చికకూల్'లో ఒక భవనంకూడా కట్టి అప్ప డప్పుడూ వచ్చిపోతూ ఉంటాడు ''సింహం జూలు పట్టుకొని ఈ పందుజుత్తు వెధవ ఆటలాడుదామని చూస్తున్నాడే ?''

విలాసంగా నవ్వేడు ఓబులయ్య ''ఆర్ ఐ రాసినదాన్లో అబద్ధం ఏమీలేదు.'' అని ఊరుకున్నాడు ముందే బలమంతా ప్రదర్శించకూడదు ఎదుటివాడ్ని పడతొయ్యాలంటే కొన్నిపాయింట్లు ఒప్పేసుకొని, వాడు గెలిచేస్తాం మరి బాధలేదు అని ధీమాగా ఉండి ఒక్కకునుకు తీస్తున్నప్పుడు, కాళ్లుపట్టుక లాగిపారెయ్యాలి వెనకనే ఉన్న గోతిలోకి

''మీ భూమినుంచి పదరు రామన్నని ఎవిక్ట్ చేయించదలచుకున్నారా ?''

''ఔను .''

''చేయించండి. .నాకెందుకు అర్జీ పెట్టేరు?''

# కొలువు

చిరునవ్వు నవ్వుతూ నూకరాజు ఓబులయ్యని చూసేడు. సెలవు మంజూరు అవడంకోసం రోగం లేకపోయినా, ఉందని డాక్టర్ సర్టిఫికేట్ ఇస్తే సెలవు మంజూరవుతుంది. ''వాడు మంచివాడని నాకు తెలుసు'' అని ఒక అధికారి రాసి ఇస్తే ఎటువంటివాడన్నా మంచివాడే ఔతున్నాడు కాగితం మ్మీద. అలాగే ''వీడు దొంగ వీడు హంతకుడు,'' అంటే చెల్లదు దానికి కోర్టువారి తీర్పు ఉండాలి. ఎలకకి తొండ, తొండకి ఊసరవిల్లీ, సాక్ష్యం ఉంటే కాని ఏదీ నిరూపించబడదు. ఈ ఓబులయ్య ఎలకా, తొండలని సాక్ష్యం తేవడమే కాకుండా అవి చెప్పినవి నిజం అని తనచేత రాయించి, అతడు చెయ్యబోయే పనులకి న్యాయం, ధర్మం అనే బురఖాలు తొడుగు దామని చూస్తున్నాడు.

''తాత ముత్తాతల కాలంనించీ సాగుచేస్తున్న భూమిమీద వాడికి హక్కులేదు ఫుట్‌బాల్‌లా ఒక్క తాపు తన్ని గెంటేవచ్చు'' అని ఓబులయ్య ధర్మశాస్త్రం వల్లిస్తే తను, ''ఓబులయ్య అన్నదే నిజం . బంతికి కన్నం పెట్టి గాలికూడా వదిలీ వచ్చు'' అంటూ కాగితంమీద సంతకం చేస్తే, సంకలు గుద్దుకుంటూ పరుగెడతాడు ఓబులయ్య ''నేనేం చెయ్యలేదు అంతా ఆ తాసిల్దారుగాడి పనే'' అంటూ దున్ని పండిస్తున్నవాడిని గెంటు తాడు ఈ సంగతులేవీ నూకరాజుకి కొత్తవి కావు

ఇష్టం ఉన్నా లేకపోయినా, ఇటువంటి వ్యవహారా లలో ఉద్యోగరీత్యా తను ఏదో ఒక పాత్ర నిర్వహించ వల్సి వస్తోంది. ఒకప్పుడు హీరో, ఒకప్పుడు విలన్. ఒకప్పుడు జోకర్ పాత్రలు ! తను కానప్పుడు మరొకడు ఈ ఉద్యోగం నిర్వహించి జరిగిన న్యాయానికి కాని అన్యాయానికి కాని ఒక దీపం వెలిగిస్తూనే ఉంటాడు.

''వాడు భూమిని వదలడంలేదు. ''

''ఎందువల్లట?'' ఓబులయ్య తెచ్చిన సిగరెట్ టిన్‌లోంచి ఒక సిగరెట్ తీసి వెలిగించేడు నూకరాజు. ఒక టిన్ను తెచ్చి తన ముందుంచేడు ఇతగాడు. మతాబాలలా పైవాడి సిగరెట్లు కాల్చడం అవినీతేం కాదు... ఈ సిగరెట్టు మరొకడు కాల్చి రోగాలు తెచ్చుకోకుండా సాయపడుతున్నాడు తను


''మామ్మూలు పాటే . వాడి తాతల కాలం నించి.. '' నిర్లక్ష్యంగా అన్నాడు ఓబులయ్య.

''భూమిమీద వాడికి హక్కు ఉందని అంటు న్నాడా ?''

''ఎలా అంటాడు ?'' కోపంగా అడిగేడు ఓబులయ్య

''ఏం ? ఎందుకనలేడుట ?''

''వాడు కౌలుకు తీసుకున్న రైతు కాదు. మా కింద వెట్టిచాకిరీ చేసే మనిషి. వాడి తాతలు కూడా వెట్టి మనుష్యులే కంబారులు. నేను వెళ్లి భూమిని దున్ననుకదా ? కూలివాళ్లని పెట్టు కున్నట్టు వీళ్లని పెట్టుకున్నాను !''



"మీ రెందుకు దున్నరుట భూమిని ?"

"మీ కారు నడపడానికి డ్రయివరుని పెట్టు కుంటే వాడికి కారుమీద హక్కులు సంక్ర మిస్తాయా ?"

"నడిపే హక్కులు సంక్రమిస్తాయి!" మరో చిరునవ్వు, నూకరాజు పెదవులనుండి.

"అంటే మీరన్నదేమిటి ?"

"మీరు నడపనంతకాలం వాడు డ్రయివర్‌గా ఉండొచ్చు"

"నా కిష్టం లేనప్పుడు వాడిని తీసీలేనా ?"

"వాడు చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే తప్ప ఎలా తీసేస్తారు ? మీ కారుని బాగా నడిపి, 'మెయింటేన్' చేస్తున్నంత కాలం వాడికి నడిపే హక్కు ఉంటుంది.."

"అద్దెకున్నవాడు ఇల్లు తనదే అన్నట్టుంది!" ఓబులయ్య అన్నాడు

"భూమిని రామన్నకి అద్దెకిచ్చేరా? అలా అయితే వాడికి మరీ ఎక్కువ హక్కులుంటాయి!" నూకరాజన్నాడు.

"నా భూమిమీది కూలీని నేను మాన్పించ లేనా?" కోపంగా అరిచినంతపని చేసేడు తాసీల్దారు ధోరణి అంతుపట్టలేదు రాత్రికి షో ఏర్పాటు చేస్తున్నట్టు హింటిచ్చేడు తను ఇతగాడి పెళ్లాం ఇతడి అధికారి దగ్గరకు రానివ్వదు. అందుకీ పొట్టివాడికి చిరుతిళ్లే గతి నీలవేణి ఇంట్లో దొరకని సౌఖ్యమేం ఉంది ?

"ఇప్పుడు రామన్నని తప్పించవల్సిన జరూ రేమిటి ?" నూకరాజు ఓపిగ్గా అడిగేడు

ఈ ఐదెకరాల భూమినీ తోటగా మార్చు కుంటాను తనకమ్మమని కుమ్మూరు పెద్దకాపు, బసవ రాజు అడిగేడు బసవరాజు మామిడితోటకి ఈ భూమి ఆనుకొని ఉంది ఎకరానికి, ఉన్న రేటుకన్న వెయ్యి ఎక్కువిస్తానంటున్నాడు కాని ఒక షరతు. దానిని కాళీ చేయించి, దానిమీద దున్నుకొనే హక్కులు ఎవరికీ లేవని తాసిల్దారు సంతకంతో ఒక కాగితం తనకిమ్మన్నాడు రామన్న కులం, వాడికి కొన్ని రక్షణ లిచ్చింది రేపు వాడు ఏదో ఒక పార్టీ మద్దతుతో లిటిగేషన్ పెడితే ఆ భూమి తోటగా మారదని పెద్దకాపు భయం రామన్నకి నయానా, భయానా చెప్పి చూసేడు కాని వాడు ఏడవడం తప్ప కాళీ చేస్తానని అనలేదు "భూమి అమ్మోరి"

క్షణం ఆలోచించి, - "వెంకన్నా! రామన్నని కేకవెయ్యి." అని చెప్పేడు నూకరాజు

వెంకన్న కేకపెట్టేడు. "రా వన్నా!" "రా...వ. న్నా!"

కళ్లూ చెవులూ ఒకటే చేసుక గమనిస్తున్న రామన్న, సింహాద్రిని తోడ్కుకొని ముందుకు వరుగు తీసేడు వరండా దగ్గరకు చేరుకోగానే రెండు చేతులూ మీదికెత్తి నమస్కరిస్తూ! "మా పెబో! యీ బీదోడ్ని తమరే కాపాడాల! పిల్లలోడ్ని మాపెబో! బూమే నా అయ్యా, అమ్మా! . యీ కరువు రోజుల్లో బూమినొగ్గి యాడకిపోతాను మాపెబో!" ఆ మాటలంటూ, లబలబా ఏడుస్తూ, నేలమీద సాష్టాంగపడ్డాడు.

క్రిందనిపడ్డ రామన్నని చూసి భయపడ్డాడు సింహాద్రి. అయ్యేమిటిలా చిన్నపిల్లాడిలా ఏడు స్తున్నాడు ? అంత ఎత్తున్న, ఏనుగంత బలమున్న తండ్రి, మరొక మనిషి కాళ్లమీద పడి ఏడవడం సిగ్గనిపించింది వాడికి, సింహాద్రి తండ్రిని అనుక రించలేదు. నిరారుగా నిల్చున్నాడు తన తండ్రి గౌరవాన్ని నిలబెట్టదలచుకొని

నూకరాజుకి రామన్న ఏడుపు ఆశ్చర్యం కలిగించ లేదు రామన్న లాటివాళ్ల ఏడుపులు విని విని చెవులు దిమ్మలుకట్టేయి ఏడవగానే సమస్యలు తీరిపోతే ఈ ప్రపంచం స్వర్గమే ఔను. మనిషి ఏడుస్తూనే పుట్టి, ఆ ఏడుపు అలా కంటిన్యూ చేసుకుంటూ వెళ్లి ఏడుస్తూనే చస్తాడు. ఏడుపు తప్ప మనిషికేముంది ?

తన కెన్నెన్నో ఏడుపులుండేవి .. ఇప్పుడూ ఉన్నాయి తన మీంచిదాట్లువేసి ఎందరో జూనియర్లు మీద మెట్లమీదికి వెళ్లిపోయేరు తను ఎందరిదగ్గర ఏడ్చినా ఎవడు విన్నాడు? ఈ రామన్న కనీసం పెడబొబ్బలు పెట్టి ప్రేక్షకుల సానుభూతిని సంపా దిస్తున్నాడు తను కాగితంమీదే ఏడవవల్సివచ్చింది కాగితంమీది ఏడుపుకి కన్నీళ్లుండవు, గొంతు ఉండదు అది ఆఫీసు గొడవ ఇంక భార్యతో గొడవ ?

పన్నగమణికీ తనకీ ఎప్పుడూ పడలేదు గుమస్తాగా ఉన్నప్పుడు ఆమె తనని పెళ్లిచేసుకుంది అది ఆమె దౌర్భాగ్యం అనుకుంది ఆమె తండ్రి తనమీది ఆఫీసరు మరొక 'ఆఫీసరు అల్లుడి'కోసం వెతికివేసారి నిరాశ పొందేడు. ఆ రోజులలో ఆఫీసరు పోస్టులేవీ ? రిటైరవడానికి అతడికింకా ఏడాదే కాలం వుండేది. అప్పుడతడి కరుణాదృష్టి తన క్రింద నున్న గుమాస్తా నూకరాజుమీద పడింది కుర్రాడు పొట్టిగా వుంటేనేంగాక, గుమాస్తా అయితేనేం గాక, తొండముదిరి ఊసరవెల్లి అయినట్టు, యీ పొట్టివాడే పోస్టులు పేస్తై ఆఫీసరవొచ్చు వటు డింతింతై, అంతంతయి ఆకాశాన్ని అంటుకోవచ్చు

తండ్రి బలవంతంమ్మీదే తనని చేసుకుంది పన్నగమణి ఆ పన్నగంమ్మీదిమణి తనకెపుడూ దొరకలేదు. పన్నగం కస్సుబుస్సు మనేది. బూరా ఎంత ఊదినా అది నాట్యం చెయ్యలేదు. ఆమె ఆమె యొక్క జీవితం నాశనమైనట్టే అనుకుంది. ఆమె కోరికలని తీర్చే డబ్బు తనదగ్గర వుండేది కాదు తనని గుమాస్తాగానే చూస్తూవచ్చింది ఆ రోజులలో . పెళ్లయి ఒక ఏడాది గడిచింది అపుడు పుట్టింటికి రాకపోకలు ఆరంభమయేయి తండ్రి రిటైరయి హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు అక్కడికిపోయి నెలల తరబడి వుండేది ఆమె నడవడి గురించి ఎన్నో ఆకాశరామన్న ఉత్తరాలు వచ్చేయి తనకి. వాటిని చూపించి అడుగుతే హేళనగా నవ్వేది అబద్ధం అని ఖండించేదికాదు.

ఇంక యీ పరిస్థితి భరించడం కష్ట మయింది నూకరాజుకి. ఒకసారి పన్నగమణి పుట్టింటికి వెళ్లి నాలుగు నెలలయినా రాకపోయేసరికి ఆమెమీద 'స్పయింగ్' చెయ్యాలని బుద్ధిపుట్టి హైదరాబాద్ వెళ్లేడు నూకరాజు. మామగారి యింటి వీధిలోనే వున్న ఒక హోటల్‌లో బస చేసేడు ఆ హోటల్ బాల్కనీలో నిల్చుంటే, మామగారి యింటి వరండా కనిపిస్తుంది నిఘా వేసిన సాయంత్రమే పన్నగమణి సంగతి తెలిసి పోయింది కారులో ఒక యువకుడు వచ్చేడు మనిషి జబరుగా వున్నాడు రాజు కూతురులా ముస్తాబయి వాడితో వెళ్లిపోయింది రాత్రి ఏ పదింటికో తిరిగివచ్చింది ఆ మర్నాడూ అదే జరిగింది మూడోరోజు నూకరాజు ఒక టాక్సీని మాట్లాడుకొని ఆ సమయానికి తయారుగా వున్నాడు యథాప్రకారం ఆ కారు రావడం, ఆమె అందులో ఎక్కడం జరిగింది కారు వెనక టాక్సీని పోనిమ్మన్నాడు కారు ఒక సినిమాహాల్ ముందు ఆగింది వాళ్లు దిగేరు. బాల్కనీకి టికెట్ తీసుకొని వెళ్లేరు లోనికి.

నూకరాజూ బాల్కనీకి టిక్కెట్ కొని, సినిమా ఆరంభమయేక వెళ్లి, హాలు చాలా కాళీగా వుండడంవల్ల, వారి వెనకనే కూర్చున్నాడు. వారి సరస సంభాషణ, రాసుకోడాలూ, పూసుకోడాలూ గమనించేడు. చీకట్లో, అతడికేసి తిరిగి చూసి గుర్తుపట్టలేకపోయింది విరామ సమయంలో లేచి, "పన్నగమణిగారూ నమస్కారం!" అన్నాడు చిరునవ్వుతో నూకరాజు ఆమె వెలవెలబోయింది

"మీరా! ఎలా ఒచ్చేరిక్కడికి ?" నీరసంగా అడిగింది

"దివినుండి దిగివచ్చేను నిన్ను చూడాలని బుద్ధిపుట్టి!"

"ఎవడు మణీ యీ పొట్టివాడు ?" కోపంగా అడిగేడు యువకుడు అసూయతో

"నా మొగుడు!" తేరుకున్న పన్నగం బుసలు కొట్టింది.

అతడు వెంటనే ప్లేటు మార్చి "ఓహో! మీరా! గ్లాడ్ టు మీట్ యూ! నన్ను శ్రీధర్ అంటారు నేను మీ మావగారి వేలువిడిచిన మేనల్లుడిని"

"నా భార్య నా వేలువిడిచి, మీ వేలు పట్టుకున్న ప్రియురా లవుతుందా ?" అని అడగ బోయి, తమాయించుకొని, "నేను లేనిలోటు కనిపించకుండా చేసేరు నా భార్యకి! కీప్ ఇట్ అప్! ఆవిడింక ఇక్కడే వుంటుంది! గుడ్‌బై!" అని చెప్పి విసురుగా వెళ్లిపోయేడు నూకరాజు. ఆ రాత్రే రైలెక్కి తన వూరు వెళ్లిపోయేడు.

ఆ మర్నాడే పన్నగమణి ఏమీ జరగనట్టు వచ్చేసింది వస్తూనే పడగవిప్పి పొడవసాగింది విషమంతాకక్కి ఆఖరికంది "నామీద సి. ఐ. డీ పనిచేసే అవసరం మీకేమొచ్చె ? అంతటితో ఊరుకున్నారా? ఒక తగు మనిషిని అందరిముందు అవమానించేరు మీలాటివాళ్లని పాతికమంది కొనగలడు నాబావ"

"అయితే వాడినే పెళ్లాడలేకపోయేవ్ ?"

"గుమాస్తా పెళ్లాం అవమని నాపెను రాసుంటే మరోలా ఎలా అవుతుంది ?"

"మించిపోయిందిలేదు తిరిగివెళ్లు! మరి యీ ఇంటి గడప తొక్కకు!"

[ఇంకా వుంది]

జీవితం చాలదు. అందుకే జన్మ జన్మలకీ నీకోసం నేను..."

శాంత హేండ్ బ్యాగ్‌లో నుంచి ఒక పాత కాగితం తీసి రవి చేతిలో పెట్టింది. అది రవి రాసిన పాత ఉత్తరం. అది అందుకొంటుంటే రవి మొహం వెలిగిపోయింది.

"శాంతా! నేనెంత అదృష్టవంతుణ్ణి? యింతకాలం నా వుత్తరం నువ్వు దాచివుంచావన్న తలపు మాత్రాన యీ అయిదేళ్ళుగా నేను పడ్డ బాధ మర్చిపోగలను." అన్నాడు.

"నన్ను క్షమించండి! యిన్నాళ్ళ మీ ప్రేమని గుర్తించలేని దురదృష్టవంతురాలిని" అంది శాంత.

"మనం గుర్తించడం ముఖ్యంకాదు శాంతా! మన ప్రేమని దైవం గుర్తించాడు. అందుకే యిలా కలిపాడు."

శశిరేఖ కాఫీకప్పులతో ప్రవేశించింది, "ఏమిటి, గుసగుసలాడుకుంటున్నారు?" అంటూ.

రవి నవ్వుతూ, "ఏంలేదు శశీ! నీగురించే ఆలోచిస్తున్నా. మరి, నీకు శాంతలాంటి వదిన వస్తే ఎంత బాగుంటుందీ? అందుకని.."

త్వరలో


## బాంధవ్యాలు

సీరియల్

"ఆ! అందుకనీ..." యేమీ తెలీనిదానిలా బుగ్గమీద వెయ్యి నొక్కుకుంటూ అడిగింది.

"మరి మనం ఎలాగూ యీ విషయాలు డైరెక్టుగా అమ్మకో, నాన్నకో చెప్పలేంకదా! అందుకని నువ్వు ముందుగా బామ్మ చెవిలో వేశావనుకో..." శశి అందుకుని, "ఆవిడగారి పబ్లిసిటీతో రెండిళ్ళల్లోని పెద్దలూ మేలుకుని, కార్యసన్నద్ధులవుతారన్నమాట! అంతేనా శాంతమ్మా! ఎంత నేర్చినావమ్మా?" అంది నాటకపక్కీలో.

శాంత సిగ్గుతో రెండు చేతులతోనూ మొహం కప్పేసుకుంది. ●



# కౌటిల్య

మంథా వెంకట రమణారావు

*(గత సంచిక తరువాయి)*

"ఇలా బెదిరిస్తారనే నాన్నని తెచ్చేను..."

"ఏడీ నీ నాన్న ... ఎక్కడున్నాడు?"

"మీ కలక్టర్ దగ్గరకి వెళ్ళి మాట్లాడుతున్నారు. పెళ్ళాన్ని పుట్టింట వదిలి మీరిక్కడ ఒక వెలుగు వెలిగిస్తున్నారని చెప్తున్నారు. నన్ను వీధినపెడితే మీ ఉద్యోగం ఊడుతుంది. అదయ్యేక మా బావ ఇండస్ట్రీలో గుమస్తాగా చేరక తప్పదు..."

ఆవేశంతో ఆమెని కొట్టేడు. ఆవేశం తగ్గే వరకూ ఆమె తన్నులుతింది. తరవాత ఆపింది. ఆమె నూకరాజుకన్నా రెండు అంగుళాల ఎత్తు. మంచి పుష్టయిన విగ్రహం. అతడి చేతులు పట్టుకుంది గట్టిగా ... ఆమెని కొట్టడంవల్ల అతడి చెయ్యే నొచ్చింది. "మీ కోపం తగ్గిందికదా? ఇంక ఆపండి ... లేపోతే..."

"ఏం చేస్తావ్?" అరిచేడు. "పైన నాన్న వున్నారు యిద్దరు పోలీసు జవాన్లతో..." చల్లగా చెప్పింది. "కలక్టర్ యింటికి వెళ్ళేడన్నావ్?" "ఇద్దరం కలిసే వెళ్ళేం. నన్ను చంపే ధైర్యంకల మగాళ్ళేమోనన్న భయంతో బందోబస్తుతోనే వచ్చేం." అంతలో మామ ప్రవేశం. "కోపం తగ్గిందా అల్లుడూ? చూడు ... నువ్వేదో అపోహ పడ్డావు... పేరుకి బావేకాని శ్రీధర్ అన్నలాటివాడు దానికి ... వాడికే ఇద్దాం అనుకుంటే అమ్మాయే ... 'చూడు నాన్నా ... బావని ఎప్పుడూ అన్నలానే చూస్తూవచ్చేను...మరోలా చూడలేను...' అంది... ఒక శుభవార్త నీకు...కలక్టరున్నాడే?... నా ఫ్రెండు కొడుకు. నీమీద మంచి అభిప్రాయం వుంది...నీకు ఆర్. ఐ. పోస్టు రాబోతోంది ... నీ పేరు వెళ్ళింది మీదకి ... నీకు అమ్మాయిమీద వుత్తరాలు రాసిన వాళ్ళే నీమీద పుల్లలు పెడతారు ... రహస్యంగా వుంచు వచ్చేవరకూ ... ఇంక నీ పెళ్ళాం నీదగ్గరే బుద్ధిగా పడివుంటుంది ... ఏమే పన్నగం ... ఏమంటావ్...?" "అలాగే నాన్నా! నేనెప్పుడన్నా అతని మాట కాదన్నానేమిటి?" అందామె. ఆ దెబ్బతో పూర్తిగా ఓడిపోయేడు నూకరాజు. మనస్సులోనే ఏడ్చేడు. ఎవరు వినేవారు?

ఆ రాత్రి మరో శుభవార్త చెప్పింది ... తనకి (పన్నగానికి) నాలుగోనెలట! పుట్టింటికి వెళ్ళి వుండి నాలుగు నెలలయింది. ఇక్కడ బయట వున్నాకే వెళ్ళింది. నాలుగోనెల కుండవలసిన లక్షణాలు లేవు. కడుపు ఎత్తుగా లేదు! ఏడో నెల

అని చెప్పి, మూడు నెలల తరవాత పుట్టింటికి వెళ్లి పోయింది. వెళ్లిన నాలుగు నెలల తరవాత పిల్లడు పుట్టి పోయినట్టు ఒక కార్డుముక్క వచ్చింది... అంగ వైకల్యంతో పుట్టినవాడు పోవడమే మంచి పనయింది. తరవాత తెలిసింది... బైట ఉండడం ఆగగానే వాళ్ల బావ సాయంతో నాటుమందు లేవో మింగింది కాని లాభం లేకపోయిందనీ... దాని ఫలితం మాత్రం ఇది అనీ. తన కింత వేగం కాన్పులు ఇష్టంలేక చేసేనని మరో అబద్ధం ఆడింది ఆరోపణ వేస్తే.

అబద్ధాల బతుకయింది తనది... అన్నీ విషంలా మింగలేకా కక్కలేకా బాధపడాల్సి వచ్చింది... తన ఏడుపు ఎవరు విన్నారు ?... మరి పిల్లలు కలగలేదు. ఏళ్లు గడిచేయి. తన హోదా పెరగడంతో పన్నగం తన పడగ దించేసుకుంది. తనకి కాపలాదారిణిగా తయారయింది... మనస్సుని అర్థం చేసుకొని తనని ప్రేమించగలిగే కోమలి కోసం మనసు కోమల మౌతుంది... ఆ లోటు భార్య తీర్చలేనపుడు వేరు బాట వెతుక్కుంటే మగాడి తప్పేం ఉంది ?

కాని ఈ ఓబులయ్య ? రంభలాటి పెళ్లాన్ని కీలుబొమ్మలా వాడి చంపేసేడు... మరో ఆమెని పెళ్లాడి ఆమె తిరగబడితే, మరో స్త్రీని పెళ్లాడేడు. ఈ ఓబులయ్యలా తనెందుకు కాలేకపోయేడు భార్య విషయంలో ? పన్నగాన్ని గుప్పెట పెట్టుకో లేకపోతున్నాడెందుకు ? ఈ ఓబులయ్యకి తనని చూస్తే వెటకారం. పెళ్లాం దగ్గర నూకరాజు 'నూకే' అని ఎన్నోచోట్ల జోకు వెయ్యడం తనకి తెలుసు. రెండో ఆట పిక్చరు చూపుతాడు ఉ... అంటే ఇతడే చాకచక్యం ఉన్నవాడు... ఇతడు చూపిస్తేనే తనకి సినిమా చూసే యోగం ఉంటుం దనుకుంటున్నాడు. ఓబులయ్యని చూస్తే ఒళ్లు మండుతుంది, వాడి ఆత్మవిశ్వాసానికి. వీడికి దన్ను ఆ అహోబలంగాడు! అందుకే తను వచ్చేక ఒక అరగంట తరవాత మీసాలు కీటుకుంటూ వచ్చేడు ఓబులయ్య. ధీమాగా కూర్చున్నాడు. సంతకం పెట్టక ఎక్కడికి పోతావ్ అన్న ధీమా. అహోబలం గాడికి కలక్టర్ దగ్గరా, మంత్రుల దగ్గరా పలుకు బడుంది. గడ్డిపోచలా తనలాటివాడిని ఊదీగలడు. ''వేగం సంతకం పెట్టు'' అన్నట్టు చూస్తున్నాడు.

- రామన్నతో నూకరాజన్నాడు ... ''చెప్పనన్నా చెప్పు ! ఏడవన్నా ఏడు ! రెండూ చెయ్యకు !''

రామన్న ప్రక్కని సింహాద్రిని చూసేడు. కుర్రాడి కళ్లు బాగున్నాయి. చురుకైనవాడిలా కనిపిస్తున్నాడు. తన కొడుకు బతికివుంటే ఈసరికి కాలేజిలో చేరివుండును. ''నీకొడుకా ?''

''ఔను మాపెబో! నాకొడుకే! పేరు సింహాద్రి...ఏదన్నా అపచారం చేసుంటే చమించాల! పడరా దొరగారి కాళ్లమీద !'' సింహాద్రిని నొక్కి నేలమీద పడుకోబెట్టేడు. సింహాద్రికి అయ్యమీద కోపమొచ్చింది.

''సరే లెమ్మను ... కుర్రాడు చురుకైన వాడే ... బడిలో వేసేవా ?'' ఆ మాటలంటూ ఓబులయ్యని క్రీగంట చూసేడు. బోనులోపడ్డ ఎలకలా ఓబులయ్య మనసులో కొట్టుకోడం గ్రహించేడు నూకరాజు. 'వీడి మొహంమండ !

***జరిగిన కథ 3:*** **తాత** తండ్రుల కాలం నుంచి తమ పొలం సాగుచేస్తున్న రామన్నను పొలం విడిచిపెట్టమంటాడు బుగత. బుగత ఫిర్యాదుపై తాసిల్దారు నుంచి పిలుపు రాగా కొడుకు సింహాద్రితో వెళతాడు రామన్న. తమ కులంవాళ్లని అందరూ ఎందుకిలా చిన్నచూపు చూస్తారో అర్థం చేసుకోలేకపోతుంది సింహాద్రి చిన్న వయసు. అధికారం వున్నంతవరకే తనకీ, తన మాటకీ విలువనే నగ్నసత్యం గ్రహించిన తహసిల్దారు నూకరాజు ముందు తను ఆ తర్వాతే మిగిలిన వారు అనే మాత్రం పాటిస్తుంటాడు. గుమస్తాగా వున్నపుడు పన్నగమణితో పెళ్లవుతుంది నూకరాజుకు. తను గుమాస్తా అన్న చిన్న చూపుతో అందకుండా వున్న పన్నగమణి వాళ్ల బావతో తిరుగుతూండటంతో వెళ్లి పొమ్మంటాడు నూకరాజు.

కేసు తేల్చక కుశలప్రశ్నలు వేస్తున్నాడే' అని అనుకున్నాడు ఓబులయ్య.

''దరమపెబువులు! మాకు సదువులేల దొరా? ఏదో యిలా ఎల్లిపోతే సాలు...''

''ఈ భూమిని ఎన్నాళ్లయి సాగుజేస్తున్నావు?''

''నాను పదేళ్లోడ్నయినప్పట్నించి దొరా !''

''అంటే ఇరవై ఏళ్లయింది...అంతకుముందు నీ అయ్య ... నీ తాత దున్నేవారా ?''

''సిత్తం దొరా!''

''ఎన్నేళ్లయి ?''

''ఏబై అరవై ఏళ్లవుతాది దొరా !''

''వాళ్లు, అంటే యీ బుగత తండ్రి, తాతా, నీ తండ్రినీ, తాతనీ మంచిగా చూసేవారా ?''

''మంచిగా సూసుకొనేవోరు దొరా ! మా కట్టం వుంచుకోనేదు !''

''మంచిగా చూసుకోడం అంటే ఏమిటో చెప్పు ?''

''నాలుగు బాగాల్లో, ఒక బాగం పంట మాకొదిలిపెట్టేవోరు దొరా !''

''గింజలకీ, నీ తిండికీ అదే ధాన్యమా ?''

''నాకు వొరికూడేల దొరా ? ఆ ధాన్యం అమ్మితే దొరికిం డబ్బుతో సోళ్లు కొనుక్కొని ఆంబలి రెండుపూట్లా తాగుతే సాలు...''

''నాగలి, ఎద్దులు ఎవరివి ? నీవా బుగతవా ?''

రామన్న ఓబులయ్యవేపు చూసేడు. ఓబులయ్య కోపంగా అన్నాడు ... ''చెప్పరా ! అలా నాకేసి చూస్తావేం ? చెప్పు !''

''బుగతవే దొరా !'' నీరసంగా అన్నాడు. ఓబులయ్య చిరునవ్వు నవ్వేడు.

ఇది అబద్ధమని నూకరాజుకి తెలుసు. ఇది ప్రతి రామన్న విషయంలోనూ జరుగుతున్నదే. ఓబులయ్య తాత, యీ రామన్న తాతకి ఒక ఎద్దుల జత, ఒక కర్రనాగలీ యిచ్చి దున్నవన్నాడు. ఆ ఎడ్లూ, నాగలీ తిరిగి బుగతకి అప్పచెప్పే బాధ్యత దున్నేవాడిది. అవి పోతే వాడే అచ్చుకోవాలి. ఆ ఎడ్లజతలు ముసలివయి చచ్చేయి ... నాగళ్లు అరిగి విరిగేయి ... వాటికి బదులుగా కొత్తవి కొనడం జరుగుతూనే వచ్చింది. రామన్న, రామన్న తండ్రీ, తాతా కనీసం నాలుగుజతల ఎడ్లు కొనివుంటారు... నాగళ్లు కొనివుంటారు స్వంత డబ్బుతో ... కాని అవి బుగతవాటికిందే లెక్క. ఎందుకంటే మొదట యిచ్చిన ఎడ్లజత, నాగలి యింకా వాపసుకాలేదు... తిరిగి అప్పజెప్పబడలేదు ... కొత్త ఎడ్ల జత కొనడానికి తాత చేసిన అప్పు అలా వుండనేవుంది... ఆ అప్పు బుగత యిచ్చిందే ... దానిమీద వడ్డీ. బుగత యొక్క వంశాని కెప్పుడూ రామన్న వంశం ఋణపడే వుంటుంది. ఆ ఋణం యెప్పుడూ తీరనిది. అంతటా జరుగుతున్నదే యిది అని నూకరాజుకి తెలుసు.

''నువ్వు రోజుకి ఎన్నిగంటలు పనిచేస్తావు ?'' తాసిల్దారు, నూకరాజడిగేడు.

''సీకటుండగానే పొలంకెళ్తే, సీకటిపడ్డాక యింటికొస్తా దొరా !''

''బువ్వ తింటాని కింటికి రావా ?''

''రాను దొరా ? అక్కడికే నా బారియ తెస్తది...''

''నీ భార్య పొలంమీద పనిచేస్తుందా ?''

''సిత్తం దొరా !''

''ఆదివారం మీకు సెలవుందా ?''

''దొరా ! బూమి దున్నడానికీ, పంట పండించడానికీ సెలవేటి ? మనింట్లో పని మనం జేసుకుందుకి సెలవుంటదా ?''

''అంటే బుగత భూమిని నీ భూమి అయినంత ప్రేమగా చూసుకుంటున్నావన్నమాట...''

''సిత్తం ! ఆ బూమే నా తల్లి దొరా !''

''సెలవు లేకుండా, రోజుకి పధ్నాలుగు గంటలు, సంవత్సరానికి మూడు వందల అరవై నాలుగు రోజుల చొప్పున్నా నువ్వూ, నీ తండ్రీ, నీ తాతలూ కనీసం ఏబై ఏళ్లనించీ ఆ భూమిని సాగుచేసుక వచ్చేరన్నమాట ?''

''సిత్తం దొరా ! అదే సత్తెం !''

నూకరాజు కుర్చీకి చేరబడి మరొక సిగరెట్టు తీసి వెలిగించేడు. గట్టిగా దమ్ములాగి, పొగ వదిలి ఓబులయ్యకేసి చూసి అడిగేడు : ''రామన్న చెప్పిన దాంట్లో ఏమన్నా తప్పులుంటే దిద్దండి !''

ఓబులయ్యకి ఒళ్లు మండుతోంది... ఈ కంబారి వెధవ చెప్పినదాంట్లో ఏవో ముఖ్యాంశాలున్నట్టు మాట్లాడతాడేమిటి ? ''ఏముంది దిద్దడానికి ? భూమిని దున్నుతున్నట్టు చెప్పేడు. అందులో ప్రత్యేకతేముంది ?'' చిరాగ్గా అన్నాడు...

నూకరాజు తల పంకించేడు... ''ఇందాక మీరన్నారు... మీ భూమిమీది కూలీని మీరు మాన్పించలేరా అని ?''

''ఔను...''

''రామన్న కూలీ అనా మీ అభిప్రాయం ?''

''వాడు వెట్టిచాకిరీ చేసేవాడు... కూలివాడి కన్న తక్కువ...''

''రామన్నకి మీరు ఇచ్చే జీతం ఎంత ? రోజువారీ ఇస్తారా, నెలవారీయా... లేక...''

''పంటలో ఒక భాగం ఇస్తాము.''

''ఎన్ని పంటలు పండుతాయి ?''

''ఏడాదికి రెండు...''

# కౌలువు

"రెండు పంటల మధ్యకాలంలో రామన్నని ఎందుకు మాన్పించరు ?"

"అదెలా కుదురుతుంది ? భూమిని, ఆవుని పోషించినట్టు పోషించాలి – ఆవు ఒట్టిపోయిందని దాని పోషణ మానమా ?"

"అంటే, రామన్నని ఏడాదల్లా, ఒక్క రోజు కూడా నాగా లేకుండా గత ఇరవై ఏళ్లుగా వాడుకుంటున్నారు..."

"ఔను... నే నెప్పుడూ కాదనలేదే ?"

"కూలీని పనిలోంచి తొలగించవచ్చున్న మీ హక్కుని ఎప్పుడన్నా వాడేరా ?"

"అంటే ?" ఆశ్చర్యపోతూ అడిగేడు ఓబులయ్య.

"అంటే, ఏ పని చెయ్యడానికన్నా, టెంపరరీగా మనుషుల్ని నియమించినప్పుడు ఆరు నెలలకి ఒకసారి తీసేస్తూ ఉంటారు. కనీసం ఒక్క రోజన్నా తీసేస్తారు... ఆ పని వాడికి ఆ ఉద్యోగం మీద ఏ హక్కులూ లేవని చట్టరీత్యా చెప్పడానికి. ఒకవేళ ఆ పనివాడు రెండు వందల నలభై రోజులకన్న ఎక్కువ ఉండే ఏడాదిలో, ఆ పనిమీద వాడికి కొన్ని హక్కులొస్తాయి..."

"వాడి నెప్పుడన్నా నేను పనిలో వేస్తేగదూ తీసెయ్యడానికి ? తాసిల్దారు ఉద్యోగ మనుకున్నా రేమిటి వాడిది? వెయ్యబడడానికీ, తియ్యబడడానికీ?" నీ ఉద్యోగం జాగర్త అన్న హింటిచ్చేడు ఓబులయ్య...

ఆ హింటు గ్రహించేడు నూకరాజు, అహో బలంగాడ్ని చూసుకొని వీడు కూస్తున్నాడే... కుయ్యి... కుయ్యి !

"అబ్బే అలా అనుకోలేదు. మీరు చెప్పిందాన్ని బట్టి మీరు ఒప్పుకుంటున్న సంగతి ఇది... అదేమిటంటే, రామన్న, వాడి తండ్రి, వాడి తాత, మీ భూమిని కూలీగా దున్నలేదు..."

"ఔను..." అనుమానంగా ఒప్పుకున్నాడు... ఓబులయ్య.

"కూలీగా దున్ననప్పుడు వారు ఆ భూమిని రైతులుగా దున్నేరని తేలుతోంది..." చిరునవ్వు నవ్వేడు నూకరాజు.

ఉలికిపడ్డాడు ఓబులయ్య. మరచురా చూసేడు. "అదేమిటూ కొత్తమాట? రైతేమిటి?"

"భూమిని కౌలుకి తీసుకొని దున్ని, పంటలు పండించి, భూకామందుకి పంటలో కొంత భాగం అద్దె కింద ఇచ్చేవాడు రైతు ! మీరు రామన్నని కూలీగా నియమించలేదుగా ?"

"వ్రాత మూలకంగా నియమించలేదన్నాను ! కాని మీరిలాటి విపరీతార్థాలుతీస్తారని అనుకోలేదు '

"పోనీ కూలీగానే... మీరన్న కంబారిగానే ఉన్నాడనుకుందాం ! ఒక్క రోజూన్నా నాగా లేకుండా మూడు వందల అరవై నాలుగూ ఇంటూ ఇరవై, రోజులు పనిచేసిన కంబారికి వాడి పనిమీద ఏ హక్కులూ ఉండవనే అంటారా మీరు?" నూకరాజు ఓబులయ్యకేసి సవిలాసంగా చూసేడు. నువ్వు గాజులు తొడిగించుకున్న, నోరులేని ఆడవాళ్ల ముందు పులివే కాని ఇక్కడ నా ముందు కాదయ్యా సరసుడా. నాతో వ్యవహారం ఆడదానితో సరసాలాడినట్టు కాదు. పెళ్లాన్ని హింసలు పెట్టి ఉరి తీసుకొని చావమన్నట్టు కాదు... రా...రా... వలలోకి రా తండ్రీ... అంటున్నాయి నూకరాజు విలాసద్రుక్కులు.

"మీరలా అనడం సబబుగా లేదు !" కోపం అణచుకొంటూ అన్నాడు.

"నేను అనడంలేదు. మీ అభిప్రాయం అడుగుతున్నాను. ఇంక కూలీలలోకూడా, మస్టర్‌రోల్, కేష్యువల్, టెంపరరీ, సెమీపెర్మనెంట్ అని ఉంటారు... అలానే సీజనల్ లేబర్ కూడా ఉంటారు. వీళ్లకైనా వారానికొకరోజు శెలవుంటుంది. నెలవారీ కూలీ అయితే జీతంతో శెలవుంటుంది... ఒక ఏడాదికిపైగా పని చేస్తే వాడికి కొన్ని హక్కులొస్తాయి... అందువల్ల, ఇరవై ఏళ్లుగా, ఒక్క రోజన్నా నాగా ఉండకుండా మీ భూమిని చూస్తున్న రామన్నకి మీ భూమిని దున్నుకుందుకి హక్కు ఉందని మనం ఒప్పుకోవాలి కదా ?" చాలా మృదువుగా గొంతుపెట్టి అడిగేడు నూకరాజు.

"అయితే ఏ భూకామందుకీ అతడి భూమి దక్కదు !" బుసబుసా పొంగేడు ఓబులయ్య.

"దక్కక ఎక్కడికి పోతుందేం ?"

"దున్నేవాడిపాలు అవుతుంది !"

"ఇపుడు దున్నేవాడి అధీనంలో లేదా భూమి? మీరు వెళ్లి దున్నుతున్నారా ?"

"భూకామందుకి దానిని అమ్మే హక్కు లేదంటారా ?"

"ఆ మాటన్నారు బాగుంది ! మీరు భూమిని అమ్మదామని చూస్తున్నారా ?" నూకరాజడిగేడు.

"ఔను !"

"ఎవరికి ?"

"ఎవరికయితేనేం ? నాకీ భూమి అక్కర్లేదు! అమ్మేస్తాను !"

"అమ్మేయండి ! ఎవరు ఆపగలరు మిమ్మల్ని? హాయిగా అమ్మేసుకోండి ! మీ భూమిని అమ్మేసుకోవచ్చు అని మీ కాగితంమీద రాసేస్తాను..." తేలికగా అని చిరునవ్వు నవ్వేడు నూకరాజు.

"మీకు తెలిసే అంటున్నారా ?"

"మీ భూమిని మీరు అమ్ముకోవచ్చని తెలిసే అంటున్నాను..."

"ఆ సంగతికాదు నే అన్నది. రామన్న ఆ భూమిని కాళీ చెయ్యందే కొనేవాడు కొనడని మీకు తెలిసే అంటున్నారా ?" అసలు సంగతి బయట పెట్టేడు ఓబులయ్య.

ఆ సంగతి నూకరాజుకి తెలును. రామన్న భూమి కాళీచేస్తే. దానిమీద మామిడితోటవేస్తాడు కొన్నవాడు ... అదే, పెద్దకాపు. తోటలో వున్న భూమి 'ఆర్చార్డ్' కింద వస్తుంది ... సీలింగ్ పరిమితిలోకి రాదు ... దాని లెక్క వేరవుతుంది, అందువల్ల యిటు అమ్మేవాడికీ, అటు కొనేవాడికీ అడ్డుగా గోడలా వున్నది యీ రామన్నే...

"దానికి నేనేం చెయ్యగలను చెప్పండి ?" విచారం వ్యక్తపరిచేడు నూకరాజు.

(29వ పేజీ చూడండి)



# కొలువు

(23వ పేజీ తరువాయి)

రామన్న ఒక నెలలోపున భూమిని వదిలిపెట్టి పోవాలని మీరు ఆర్డరు వెయ్యాలి ఇరుపక్షాలనీ విన్నారుకదా ?'' అవసరం అయితే ఇన్నేళ్ళూ పని చేసినందుకు రామన్నకి వందరూపాయలు ముట్ట చెప్పడానికి నాకు ఏ అభ్యంతరమూ లేదు !''

తాసిల్దారు నూకరాజు భుజాలెగరేసి నిర్లిప్తంగా అన్నేడు ''ఏ రూలు ప్రకారం రామన్న, నెల లోపున భూమి వదిలిపెట్టాలని ఆర్డరు వెయ్యమంటారు ? మీకింద భూమి వున్నంతవరకూ, రామన్నకి మీ భూమిని సాగుచేసే హక్కుంది అమ్మేస్తామంటారూ ? అమ్మేయండి ! అమ్మేసేక ఆ కొన్నవాడూ, రామన్నా మాట్లాడుకుంటారు కొత్త ఒప్పందానికొస్తారు మీకూ దానికీ ఏ సంబంధమూ వుండదు ''

''మళ్ళా మొదటికే వస్తున్నారు ? 'వేకెంట్ పొజెషన్' ఇవ్వందీ ఇల్లెవడన్నా కొంటాడండీ ? అద్దెకున్నవాడితోసహా యిల్లు అమ్మగలరా ?'' కోపంగా అన్నాడు ఓబులయ్య

''అంటే రామన్న మీ భూమిని అద్దెకి తీసుకున్నాడంటారా ?'' శ్రద్ధ చూపిస్తూ అడిగేడు నూకరాజు

ఓబులయ్య సహనం ఒక్కసారిగా ముక్కలయింది విసురుగా లేచి కేకలు వేసేడు 'ఇందులో మీరు ప్రవర్తిస్తున్న వ్యవహారం ఏమీ బాగులేదు న్యాయం నా పక్షాన ఉన్నా ఎందుకో నా మీద మీరు పగబట్టి నాకు న్యాయం జరగకుండా చూస్తున్నారు మీమీద మీ పై అధికార్లకు నేను కంప్లేంటివ్వవలిసి వస్తుంది మీ ఆట లేమిటో నేనూ చూస్తాను ! అహోబలరావు సంగతి తెలుసు కదూ ? ఈ రామన్నలాటి వాళ్ళని వందమందిని ఉప్పుని ఊదీగలను !''

అందరూ స్తబ్ధులయ్యేరు రామన్నకి మూర్ఛ వచ్చినట్టయింది దొరమీదే మరో దొర కోపంతో నోరు జేసుకోడం వాడింతవరకూ కని విని ఎరుగడు 'తాసిల్దారు దొర నాయం సెప్తానంటూ ఉంటే, ఈ చిన్నబుగత దొర పనికిరాదంటున్నాడు !''

''మీ పేరు అహోబలరావా ?'' తాసిల్దారు నూకరాజు చిరునగవుతో అడిగేడు

''కాదు ! నా పేరు ఓబులయ్య !'' విసురుగా అన్నాడు

''మరి అహోబలరావు సంగతి నాకెందుకు తెలియాలి ?''

''ఎందుకు తెలియాలో తరవాత తెలుస్తుంది ! సెలవ్ ! వస్తాను !'' ఆ మాటలంటూ విసురుగా వెళ్ళబోయేడు ఓబులయ్య

కాని ఒక కర్కసమ్మైన కంఠం విని ఆగి పోయేడు ఈ కంఠం పదును వజ్రంకత్తిలా ఉంది కఠోరంగా ఉంది ''ఆగండి ఓబులయ్యా !''

అదిరిపడి, ఆ గొంతు వినవచ్చిన దిక్కుగా చూసేడు అది నూకరాజు నించి వచ్చినదే కాని అతడి గొంతులా లేదు అతడి ముఖంలో ఇదివరకటి చిరునవ్వు లేదు అధికార శక్తితో ముఖం హుందాగానూ, భయం పుట్టిస్తూనూ ఉంది

''మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాను కదలకుండా అక్కడ నిల్చోండి !'' తాసిల్దారు సింహంలా గర్జించేడు శిలాప్రతిమలా ఉండిపోయేడు ఓబులయ్య

అతడి గొంతు ఒక్కసారిగా పడిపోయింది

''ఎరెస్టా ? ఎందుకు ? ఇదెక్కడి జులుం ?'' పాలిపోయిన ముఖంనించి నీరసంగా వచ్చేయి మాటలు

''ఒక ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి మీకు అనుకూలమైన పని చెయ్యమన్నందుకు, దర్యాప్తు జరుగుతూ ఉండగానే, అడిగిన ప్రశ్నలకి జవాబివ్వక తూలనాడి, అవమానించినందుకు !''

''మీ కెవరిచ్చేరు పవర్సు ? నన్ను నిర్బంధించే శక్తి మీకు లేదు !''

ఇప్పుడు మళ్ళా చిరునవ్వు నవ్వేరు తాసిల్దారు ''నాకు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్‌కుండే పవర్సున్నాయని మీకు తెలీదేమో నేను ఎక్కడ కచేరీ చేస్తే అదే కోర్టుగా వ్యవహరించబడుతుంది నా పని సక్రమంగా జరుపుకుందుకి నా శక్తిని ఉపయోగించడంలో ఏమీ అడ్డు లేదు నాకు !''

''మీరు ఫోర్సు ఉపయోగిస్తున్నారు ! తరవాత విచారిస్తారు !''

'నాకెప్పుడూ నా పని సక్రమంగా చేస్తున్నందుకు విచారం వుండదు మీరు ఫోర్సు ఉపయోగిస్తే, నేనూ అదేపని చెయ్యక తప్పుతుందా ? మీలాటి ప్రతివాడూ బెదిరించేసరికి నేను అదిరిపోతే నేను యీ పోస్టులో వుండి లాభం ఏమిటి ? ఏయ్ ! వెంకన్నా !'' అంటూ కేక వేసేడు నూకరాజు

''చిత్తంసార్ !'' యీసారి వెంకన్న దొర దగ్గర చనువు ప్రదర్శించలేదు భయభక్తులతో చేతులు కట్టుక నిల్చున్నాడు

''పోలీస్ స్టేషనుకి వెళ్ళి సబ్‌ఇన్‌స్పెక్టరునీ, యిద్దరు జవాన్నీ కేకేసుకరా, నే చెప్పేనని హేండ్ కఫ్స్ తెమ్మను ''

''చిత్తం సార్ !'' వెంకన్న, దగ్గర్లోనే వున్న స్టేషన్‌కి పరుగుతీసేడు

ఓబులయ్య నీరసంగా కుర్చీలో కూలబడ్డాడు 'నన్ను ఎరెస్టు చేస్తారా ? నాకు బేడీలు వేస్తారా ? ఏమిటేది ?''

''మీ అహోబలరావు దగ్గరికి బెయిల్‌కోసం కబురుచేస్తారా ? అతను మీకు బెయి లివ్వడానికి వస్తే అతన్నీ ఎరెస్టు చేస్తాను ! మీకోసం కాదా కుర్చీ నిల్చోండి ! స్టేండప్ !'' కరకుగా అన్నాడు

ఓబులయ్య కొక్కసారిగా ముఖం తిరిగింది ముందుకు దబ్బున పడబోయి తమాయించుకొని, నిల్చోలేక, కటిక నేలమీద కూర్చుండిపోయేడు

కొంతసేపటివరకూ మాటలు పెగల్లేదు ఓబులయ్యకి ఆఖరికి నీరసంగా అన్నాడు ''తప్పయింది నాది క్షమించండి !''

నూకరాజు ముఖంమ్మీదికి చిరునవ్వు క్షణకాలం వచ్చి మాయమయింది

''ఆడవాళ్ళముందు ప్రగల్భాలు పలికినట్టు కాదయ్యా ఓబులయ్యా, నూకరాజుతో వ్యవహారం ఇది నీ హీరోగిరీ నీ ముండల దగ్గర చూపు తాసిల్దార్ నూకరాజు పెళ్ళాం నూకరాజుని ఎడం కాల్తో తంతుందని ప్రచారం చేసేవ్ కదూ ? నువ్వూ ఓ తాపు తందామనుకున్నావ్‌కదూ ?'' అని మనసులో అనుకున్నాడు నూకరాజు

''మాటలతో కాదు యీ కాగితంమ్మీద రాసి యివ్వండి చేసిన తప్పు ఒప్పుకుంటాను క్షమించమని కోరండి '' కాగితం, కలం ఇచ్చేడు నూకరాజు వణికే చేతులతో, ఫైలు ఒత్తుకి తీసుకొని ఎపోలజీ లెటర్ రాయ నారంభించేడు ఓబులయ్య

నూకరాజు ఆర్ ఐ ని చూసేడు అతడు వణుకుతూ వచ్చి చేతులు కట్టుకు నిల్చున్నాడు

''నేను వెంటనే వెళ్ళిపోవాలి శ్రీకాకుళం వెళ్ళే బస్సు ఏదన్నా వుంటే కబురుచెయ్యండి !''

'చిత్తం సార్ !'' జారే పంట్లాన్ని సర్దుకుంటూ ఆర్ ఐ పౌడుతీసేడు

''సబ్-ఇన్స్పెక్టర్‌కి రానవసరం లేదని చెప్పండి !'' నూకరాజన్నాడు

''చిత్తం ! చిత్తం !'' ఆర్ ఐ యమ స్పీడ్‌లో వెళ్ళేడు

''రామన్నా !'' నూకరాజు పిలిచేడు

''సిత్తం దొరా !'' వణుకుతూ ముందుకు వచ్చేడు రామన్న

''ఆ భూమిని నువ్వు దున్నుకుందుకి ఏ అడ్డూ లేదు ! దానిని అమ్మేసినా, దానిని నువ్వే దున్నుకోవచ్చు నువ్వు దున్నుకున్నంతకాలం దాని మీద తోట వెయ్యడానికి వీలులేదని ఆర్డరు వేస్తున్నాను !''

రామయ్య సాష్టాంగపడి 'దరమ పెబువులు ! తమ ఋణం తీర్చుకోలేను మా ప్రెబో ! నన్నూ నా కుటుంబాన్నీ రచ్చించినారు !'' వలవలా ఏడ్చేడు

''ఓరే అబ్బాయీ ఇలారా !'' దొరగారు సింహాద్రిని పిలిచేరు

రామయ్య గమ్మున లేచి, సింహాద్రిని ముందు కీడ్చి, ''ఎల్లరా ! పెబువులు పిలుత్తున్నారు !'' అన్నాడు

నూకరాజు ముఖం ఇప్పుడు ఎంతో ఆకర్షవంతంగానూ, ఎంతో శక్తివంతమైనదిగానూ సింహాద్రికి కనిపించింది ''చిన్నబుగత వొణికిపోనాడే! దొరసాని మంచోడు !'' అనుకున్నాడు దొర దగ్గరగా వెళ్ళి పాదాలకి మొక్కి ''దొండం దొరా !'' అన్నాడు చిన్నగొంతుతో

''మంచిది మంచిది అయ్య చెప్పినట్టు విని, బుద్ధిగా చదువుకో ఇందు ఈ మిఠాయి, పళ్ళు ఇంటికి తీసుకెళ్ళి తిను మీ అమ్మకియ్యి '' అంటూ పొట్లాలలో, తినగా ఇంకా ఎక్కువగా మిగిలిపోయిన మిఠాయి, పళ్ళు సింహాద్రికిచ్చేడు అందుకొని, చేతులెత్తి మరోసారి మొక్కేడు సింహాద్రి

దొర ప్రక్కనే ఎతికిలపడి కూర్చున్న చిన్నదొర (బుగత) కాళ్లకి రామన్న మొక్కేడు కాని అతడు తన పాదాలని తాకనివ్వలేదు

[ ఇంకా ఉంది ]

**బాతాఖానీతో పక్కవారిపని పాడుచేయకండి ! అదే క్రమశిక్షణ**

# కౌలుపత్రం

### మంథా వెంకటరమణారావు

తిరుగు ప్రయాణం ఎంతో ఆనందంగా జరిగింది సింహాద్రికి. కిళ్లీ కొట్టుదగ్గర ఆగి, ఐదుపైస లిచ్చి ఐను కొనిచ్చేడు సింహాద్రికి, అయ్య. "ఎళ్తున్నాం బాబూ! నీ దయవొల్ల దొర, సానా మంచిగున్నడు. పని పండయినాది..."

ఇద్దరూ రోడ్డుపట్టేరు మళ్లా...

"అయ్యా! తీపి తింటావేట్రా?" సింహాద్రి తండ్రిని ప్రేమగా అడిగేడు.

"నాకొద్దురయ్యా! నువ్వు తిను!"

"అమ్మ కిచ్చినాక తింట్రానయ్యా..." కాస్త ఊరుకొని అడిగేడు... "బుగత ఏలరా అట్టాగ కూకుండిపోనాడు? వొణికిపోనాడ్రా దొరకాడ?"

"దొరంటే యేనకాలమనుకున్నవేటి? దొరతో ఎకసెక్కాలాడితే అట్టానే అవుద్దిరా!"

"నేమా సదువుకుంటాన్రా ఇసుకూల్లో?"

"అట్టాగేనేరా... దానికేటి..."

ఆనందంతో సింహాద్రి ముందుకు పరుగు లెత్తేడు...

"ఆగురా... ఆగు... ఏలరా అట్టాగ పరుగు.. పడగలవ్!" రామన్న కేక వేసేడు.

ఎండ ఉన్నా చల్లటి గాలికూడా వీస్తోంది.

కడుపులో ఆకలిగా ఉన్నా మనసులో ఆనందం పొంగి పొరుతోంది ఇద్దరికీ...

పగటి కలలు కంటూ ముందుకి నడిచేరు తండ్రీ, కొడుకూ.

## 4

ఆరోజు ఎంతో సంబరపడింది పైడమ్మ కొడుకు చేతిలోని మిఠాయి పొట్లాన్ని. మొగుడు తెచ్చిన మంచి మాటని విని ఆనందంతో పొంగి పోయింది. ఆమె అందమైన ముఖం మరీ అందంగా కనిపించింది రామన్నకి. సింహాద్రి చెప్పినదంతా విని, వాడి బుగ్గలు ముద్దుపెట్టుకుంటూ అన్నది. "మన కట్టాలు తీరిపోయినయిరా .. మంచిరోజు లొచ్చినాయి!"

ఆ రాత్రి ఎన్నో కబుర్లు చెప్పుకున్నారు వెన్నెలలో, ఆరుబైట పడుకొని, రామన్నా, పైడమ్మా ఎన్నో కలలుకన్నారు ముందు రాబోయే రోజుల గురించి, సింహాద్రి చదువు గురించీ.

ఆ మరునాడు అడిగినవాళ్లతోనూ, అడగని వాళ్లతోనూ దొర మంచితనం గురించీ, తనకి జరిగిన మంచి గురించీ చెప్పక తిరిగేడు రామన్న.. స్నేహితుడు శివన్న తప్ప తక్కిన ఎవ్వరూ నిజంగా సంతోషించలేదు .. పైవాడికి మంచి జరిగితే ఆనందించే గుణం మనిషి కెక్కడుంది? అసూయ ముందు పుట్టింది. తరవాత మనిషి పుట్టేడు.

వారంరోజులు గడిచేయి. రామన్న, పొలానికి వెళ్లి వస్తున్నాడు. ఎడ్లని తోలుకొని, నాగలి పట్టుకొని తెల్లవారుజామునే వెళ్లడం, చీకటి పడ్డాక రావడం. సింహాద్రి, పైడమ్మా సాయం చేసేరు. ఆ నేల వారికి కొత్తగా అగుపించింది ... నిన్నొదిలి ఎళ్లనే అమ్మా ... నీకడుపు సల్లగా మమ్మ కాపాడు తల్లీ ... అని మనసులో వేడు కున్నారు.

ఆరోజు శుక్రవారం ... పొద్దున్నే పొలానికి వెళ్లేడు ... నలుగురు జమాజట్టీలలాటి మనుషులు కర్రలు పట్టుకొని పొలానికి వచ్చేరు నలుగురూ చుట్టుముట్టి ఎడ్లనీ, నాగలినీ పట్టుకున్నారు.

"ఎవురు మీరు? నా యెడ్లనేల పట్టు కున్నారు?" అని అడ్డుపడబోయిన రామన్నని తోసేరు.

"నోర్ముయ్యరా .. నంజ..." బూతులు తిట్టేరు ... "నీ అబ్బవిరా ఎడ్లూ నాగలీ?"

"నాయి! ఎడ్లూ నాగిలీ నాయి! మీరెవురు?" లేచి అడ్డుపడబోతే కర్రతో ఒంటిమీద ఒక్కటి వేసేడు అందులో ఒకడు రామన్న నేలమీద పడ్డాడు

"ఎళ్లి దొరతో సెప్పుకోరా నంజ ..దొరకాడ సొచ్చికం సెప్పినావే యివి బుగతవేనని? బుగత సొమ్ములు బుగత ఒట్టుకరమ్మన్నాడు. అడ్డేవంటే సంపుతాం జాగర్త!"

ఎడ్లనీ, నాగలినీ తీసుకుపోయేరు. కళ్లవెంట కారే నీటి మసకగుండా ఎడ్లని తోలుకపోతున్న వారివైపు నిస్సహాయంగా చూసేడు రామన్న. మరి

**(గత సంచిక తరువాయి)**

**జరిగిన కథ :4** తాత తండ్రుల కాలం నుంచి తమ పొలం సాగుచేస్తున్న రామన్నను పొలం విడిచిపెట్టమంటాడు బుగత బుగత సిర్యాదుపై తాసిల్దారు నుంచి పిలుపు రాగా కొడుకు సింహాద్రితో వెళతాడు రామన్న. తమ కులంవాళ్లని అందరూ ఎందుకిలా చిన్నచూపు చూస్తారో అర్థం చేసుకోలేకపోతుంది సింహాద్రి చిన్న వయసు. అధికారం వున్నంతవరకే తనకీ, తన మాటకీ విలువనే నగ్నసత్యం గ్రహించిన తహసిల్దారు నూకరాజు ముందు తను ఆ తర్వాతే మిగిలిన వారు అనే మాత్రం పాటిస్తుంటాడు. గుమస్తాగా వున్నపుడు పన్నగమణితో పెళ్లవుతుంది నూకరాజుకు. తను గుమాస్తా అన్న చిన్న చూపుతో అందకుండా వున్న పన్నగమణి వాళ్ల బావతో తిరుగుతూండటంతో వెళ్లి పొమ్మంటాడు నూకరాజు. తనను పొమ్మంటే వుద్యోగం పోతుందని బెదరించి నూకరాజుని లొంగదీస్తుంది పన్నగమణి. బుగత ఓబులయ్య ప్రవర్తనకి మండిపడ్డ నూకరాజు రామన్నకి అనుకూలంగా ఆర్డరువేస్తాడు.

ఎలా దున్నడం ... యీ మొలకలు పెద్దవయితే పొలంలో నాటాల ... తక్కిన పొలమంతా దుక్కి దున్నాల ... ఎడ్లూ లేవు ... నాగలీలేదు.

ఇంటికి ఒక్కడూ తిరిగొచ్చేడు. జరిగింది పైడమ్మకి చెప్పేడు. పైడమ్మ బిత్తరపోయింది "సినబుగత మనమీద పగబట్టినాడ్రా .. యింక యీడుండి నాబమేటి? పద, యింకో వూరు పోదాం."

"యేడికి పోతామే? యేడికి పోయినా యేటుంది? పుట్టినకాడ్నించి భూమిని నమ్మక బూడనే వుంటమి. యెవసాయం తప్ప నాకేటి తెల్సు?" దిగాలుపడి కూర్చుండిపోయేడు.

"మరేడా పొలాలు నేవా? ఆ పనే జేసు కుందాం పద! కూలీ నాలీ జేసుకుంటే యింతకన్న సుకంగ బతకొచ్చు .. గరివిడిపోదాం ఆడ కార్కానాలో పని దొరుకుద్ది!"

వారం రోజులు పనీపాటూ లేకుండా గడిపేడు రామన్న.

ఎడ్లూ నాగలీ లేని రామన్నని ఇదివరకటి మర్యాదతో చూడడం మానీసేరు గూడెంలోని కులంవాళ్లు

లాడి అప్పన్న అరువు ఇవ్వనన్నాడు . పాత బాకీ తెమ్మని కూర్చున్నాడు పొలం కోసం వడ్డీకి అప్పు తెచ్చేడు ఏడాది క్రితం, పైడమ్మ గొలుసు తాకట్టుంచి... ఆ గొలుసు ఇప్పుడు పోయేటట్టుంది

తనకి మాటసాయంగా ఉండే తన స్నేహితు లనుకున్న తక్కిన తనలాటి రైతులు, రామన్నతో మాట్లాడడానికే భయపడుతున్నారు . రామన్న పొలానికి వెళ్తున్నాడు వస్తున్నాడు

ఒక చిన్న మడిచెక్కలో మొలుస్తున్న వరి మొలకలని ఎవరో ఊడదీసేరు ఒక రాత్రి. ఉదయం వేళ్లేసరికి మొలకలన్నీ మాయమయినయి తిరిగి నాటడానికి మరి వరి మొలకలు లేవు! తల చేతులతో పట్టుకొని ఏడుస్తూ కూర్చుండిపోయేడు రామన్న. ఇంక ఎడ్లూ, నాగలీ ఎరువు తెచ్చుకున్నా, ధాన్యం ఎవడిస్తాడు మళ్లా జల్లడానికి?

రోజూ వెళ్లి, పొలాన్ని చూసి, కన్నీరు కార్చి తిరిగి వస్తున్నాడు

ఒకనాటి రాత్రి రామన్న ఇంట్లో దొంగలు పడ్డారు. ఇంట్లో ఉన్న గింజలు, ధాన్యం అమ్మేక, సంవత్సరమల్లా వాడుకుందుకి ఉంచుకున్న రూపా యలు అన్నీ పోయేయి ఆ చిన్న గుడిసెకి తలుపులూ, ద్వారబందాలూ లేవు దొంగలు డబ్బున్నవాడి ఇంట్లో పడతారు తప్ప, బీద రామన్న ఇంట్లో పడతారని ఎలా అనుకోగలడు రామన్న? కాని పడ్డారు. ఏమీ మిగల్చకుండా ఊడ్చుకపోయేరు. అటుమరిచి నిద్రపోతున్న వారెవ్వరూ మేల్కోలేక పోయేరు. సడి అయితేకదా? బీరువాలు పగల కొట్టాలా, ఇనప్పెట్టెలు విరక్కొట్టాలా? తాళం లేని రేకుపెట్టెలో ఉన్న డబ్బు, రెండు బస్తాల్లో ఉన్న ధాన్యం, ముంతా, చెంబూ

ఎవరితో చెప్పుకున్నా ఎవ్వరూ గోడు వినిపిం చుకోలేదు శివన్న వచ్చి సానుభూతి చూపేడు. వాడిదగ్గర మాత్రం ఏముందికనక ఇవ్వడానికి? వాడూ, వాడి పెళ్లాం, ఇద్దరు పిల్లలూ, పొలం పని కూలికి చేసి పొట్ట నింపుకుంటున్నారు

ఊదుపులూ, కోతలూ అయినప్పుడు పని తగు ల్తుంది... ఎండాకాలంలో పని ఉండదు. రామన్న పోలీసు స్టేషన్‌కి వెళ్లి రిపోర్టిచ్చేడు, శివ్వన్న వద్దంటున్నా. రెండు పుట్ల ధాన్యం వంద రూపాయల నగదు పోయేయని.

"నీ కంత డబ్బెక్కడిదిరా ?" హెడ్డుగారు ప్రశ్నించేరు.

"పండక్కి దాన్యం అమ్మగా వొచ్చిన సొమ్ము దొరా... కరుసవగా అదే మిగిలినాది... రెండు పూటలా అంబలికీ, ఎడ్లకి మేతకి సిట్టుకోసం సరిపోద్దనుకున్నాను..."

"నీ దగ్గర ఆ సొమ్ముందని దొంగకి ఎలా తెలుసురా ? యీ చోరీ జరిగిందని నమ్మమంటావా ?" అని ఎదురు తిరిగేసరికి రామన్న నిరుత్తరుడయ్యేడు.

"ఓరి దొంగెధవా ! దొంగతనం ఏటీ నేకుండ, దొంగతన మయిందన్జెప్పి సిన్నదొరమీద నేరం ఏద్దావని ప్లానేసు కొచ్చినావ్రటా ?" అన్నాడు కాన్స్టేబులు. చిన్నదొర పలుకుబడి ఇంకా ఈ ఊరు నించి పోలేదు.

"అలాటి పన్లు నా నెప్పుడన్నా జేస్తానా బాబూ !" చెంపలు వేసుకున్నాడు రామన్న.

"పట్నం ఎళ్లి సిన్నదొరమీద సొచ్చికం సెప్పి నోడివి నువ్వేటన్నా జేస్తవ్..."

హెడ్డు మధ్యలో జోక్యం కలిగించుకున్నాడు... "ఒరే రామన్నా... ఈ భూమి నీ బాబుగాడిదిరా ? పట్నం వెళ్లి దొరచేత ఆర్డరేయించుకొచ్చేవ్.. ఆడార్డరేసేడు దున్నుకోమని... నువ్వు గెంతుకుంటూ ఒచ్చేవ్... దున్నుకోరా... దున్నుకో... ఆ దొరనే ఎడ్లు కొనమను...ఆ దొరనే నీ సొమ్మెత్తకమను !" ఇలా నడిచింది... లాకప్‌లో పెట్టి తన్నడం మినహా జరగవల్సినవన్నీ జరిగేయి.


రెండు రోజుల తరవాత తెలిసింది. చిన్నబుగత, పొలాన్ని పెద్దకాపు బసవరాజుకి అమ్మేసేడని ఈ పెద్దకాపు తనని పొలంమించి గెంటాలనీ, ఊరులోంచి తరమాలనీ చూస్తున్నాడు. ఆ సంగతి తెలిసేక జరుగుతున్న పనులకి ఒక అర్థం కనిపించింది.

తన దగ్గరనించి తోలుకపోయిన ఎడ్లు, ఆ ఊరులోనే మరొకడి పొలంలో దున్నుతూ కనిపించేయి. "యివి నా ఎడ్లు... యిది నా నాగలి !" అన్నాడు రామన్న ఆ రైతుతో.

"యివి పెద్దకాపుకాడ కొనుకున్నాను ఐదొందలకి... కావలిస్తే పెద్దకాపు నడుగు.." అని సమాధాన మిచ్చేడు ఆ రైతు...

పెద్దకాపు బసవరాజు ఇంటికి వెళ్లేడు రామన్న బసవరాజు విజయనగరం వెళ్లేడుట... "యిజ్జనారం యెళ్లినాడు దొర..." అన్నాడు, దొరకాని ఒక మీసాల ముసలాడు.

ఇంటికి తిరిగివచ్చేడు... అంటే పూరిగుడిసెకి...పైడమ్మ ఒక మూలని కూర్చొని ఏడుస్తోంది. వెండి బంగారాలు ఎలానూ లేవు. ఉన్నవి అమ్మేయడం అయిందేనాడో. రెండు పూటలా ఇంత అంబలి తాగి బతకడానికన్నా హక్కు లేదా ? తనూ, తన మొగుడూ, రెక్కలు ముక్కలయేటట్టు కష్టపడి భూమి సాగుజేసి, పండినదానిలో తమకి మిగిలిందేదో అమ్ముకొని బతుకుతున్నారు. ఇంత అన్యాయమా ? "యేటి మేంజేసిన తప్పు ?" అని తనకి తెలిసినవాళ్ల నడుగుతే ఎవ్వరూ జవాబివ్వలేక పోయేరు.



"పల్లకోయే అమ్మా ! యేడవకే...నువ్వేడిసినా వంటే సూడలేనే !" సింహాద్రి ఓదార్చడానికి ప్రయత్నించేడు

"పల్లకో . పల్లకో పోయిందేదో పోతే పోనాది... పేణం ఉంటే ఏడైనా బ్రతకొచ్చు. " అన్నాడు రామన్న.

మరో వారం రోజులు గడిచేయి భుక్తి గడవడం కష్టమయింది. శివ్వన్న తోచినంత సాయం చేసేడు. కాని మరో సంసారాన్ని ఆదుకోవాలంటే మాటలా, కరువు కాలంలో !

మరో దారి లేక, కర్రలుకొట్టి అమ్ముకుందామని, గొడ్డలి పట్టుకొని, సింహాద్రి వెంటరాగా ఊరు అవతలికి వెళ్లేడు రామన్న. ఎన్నో చెట్లున్నాయి. ఒక మోపు కర్రలు రూపాయవతాయి. చిన్న మోపు అర్ధరూపాయి. ఎండి మోడువారిన ఒక చెట్టుని ఎంచి కర్రలుకొట్టి ఒక కావిడిగా వేసుకుని వచ్చేడు రామన్న. సింహాద్రి చిన్న మోపు నెత్తిన పెట్టుకున్నాడు.

ఊళ్లో కర్రల మోపులు అమ్మదామని తిరిగేరు. మొన్నటివరకూ భూమి దున్నుకొనే రామన్న, పువ్వులు అమ్ముకొనే రామన్న, ఉన్న ఊరులోనే కట్టెలు అమ్ముకుందామని చూసేడు. కాని రామన్న దగ్గర ఎవ్వరూ కొనలేదు. రామన్న దగ్గర కొన్నవాడి పేరు పెద్దకాపుకి వెళ్లడానికి అట్టేసేపు పట్టదు ... ఇంక వాడి పనీ రామన్న పనే ఔతుంది తిరిగి తిరిగి అలిసి గుడిసెకి వచ్చేరు తండ్రీ కొడుకూ

పొలంలో పండిన కూరగాయా వుడికించుక తిన్నారు

అదీ అట్టేరోజులు జరగలేదు బసవరాజు నియమించిన మనిషి, పొలంయొక్క కాపుదల తీసుకున్నాడు రామన్న కూరలు కొయ్యబోతే వారించేడు "నీకు సేవుంటే పొలం దున్నుకో .. దాన్యం ఎయ్యి. ఈ భూమ్మీద పండిన కాయాగూరా పెద్దకాపువి అవి ఒట్టుగెళ్లి తేరగా తిందామంటే కుదర్దు. " రామన్న ఎంత బ్రతిమిలాడినా లాభంలేకపోయింది

కర్రలుకొట్టి, పట్నం తీసుకెళ్లి అమ్ముకుందామనుకున్నాడు. గొడ్డలి పట్టుక బయల్దేరేడొకరోజున. వాడి వెనుకనున్న పెద్దకాపు గూఢచారులు, వాడు చెట్టు ఎక్కేసరికి వెళ్లి చెట్టు దిగమన్నారు. "దిగిరా సెట్టు...నీ తాత సొమ్మురా? దిగుతావా ఎముక లిరగదన్నమన్నావా ? యిదంతా పెద్దకాపు యిలాకా " రామన్న దిగేడు. వాళ్లు రామన్న గొడ్డలి లాక్కొని పరారీ అయ్యేరు

ఇంక వస్తు లుండడమే గతి అయింది ... ఆకలి బాధకి ఓర్చుకోలేక పెద్దకాపు యింటికి వెళ్లేడు రామన్న ఒక సాయంత్రం. సంజగాలులు వీస్తున్నాయి. బసవరాజు వీధి వరండాలో వాలుకుర్చీ వేసుకొని తీరుబాటుగా చుట్ట కాల్చుకుంటున్నాడు. రామన్న రావడం కనిపెట్టి, చూడనట్టు ముఖం పెట్టేడు.

"దొరా! దండాలు దొరా!" చేతులెత్తి నీరసంగా అన్నాడు రామన్న.

"ఎవ్రరా ? ..." గంభీరంగా అన్నాడు బసవరాజు కళ్ళు లేనట్టు.

"రావన్నని దొరా! సిన్నబుగత బూమి దున్నేవోడిని..."

"వాకాడకేలొచ్చినావ్ ? సిన్నబుగత కాడకే పోరా !" మీసాలు సర్దుకున్నాడు.

"ఇంక తమరే దొరా నా అయ్యా ..అమ్మా... తమరే నా బుగత! తమ బూమి దున్ను కుంటాను ... ఆ బూమి యింక తమదికదా దొరా ?"

"పొలం కొన్నాను ... నిన్ను కొన్నేదు నువ్వెవుడికాడ పన్జేసేవోడివో ఆడికాడికే పోరా ... ఆడే నీకు పనిస్తాడు. నీకూ నకూ ఏటి సంబంధం ?"

"తమరి పొలం దున్ననివ్వండి దొరా ! తాతల కాడ్నించి దున్నుకుంటున్నాం ... తమరు దయ సూపకపోతే యీ బొట్టెడూ, నా బారియా, నానూ మరి బతకనేం దొరా ! వోరందినాలయి ఎవురూ కూడు తిన్నేదు. గంజయినా తాగనేదు. సొమ్ములన్నీ సిన్న బుగత తోలుకపోనాడు ... దొంగలు పడి డబ్బొట్టుకపోనారు ... కర్రలు కొట్టుకుందా మంటె గొడ్డలికూడా నేదు ... రచ్చించు దొరా !" నేలమీద సాష్టాంగపడ్డాడు రామన్న.

తండ్రి దుఃఖాన్ని చూస్తున్న సింహాద్రి మనస్సు అంటుకుంది. ఆకలిమంటకన్న గుండెలోని మంట ఎక్కువయింది. తండ్రికి జరుగుతున్న అన్యాయం, అవమానం, బహిష్కారం వాడి మనస్సు గ్రహిస్తూనేవుంది. పెద్దకాపు పెద్ద కోరలతో, గోళ్లతో, అమ్మవారిలా నాలికతో వాడి కళ్లకి కనిపించేడు. "రాజు కొడుకు రాచ్చసుల్ని సంపేవాడు ... కాని నాను రాజు కొడుకుని కాను... కంబారి రావన్న బొట్టెడ్ని !" యీ ఆలోచనలిలా రాకపోయినా, మాటలలో చెప్పలేని కోపం ఎగసింది. కాని కోపం మనసులోనే వుండిపోయింది.

"నా పొలం ఎవుడూ దున్నొద్దు. అదట్టాగే పడుంటది. దానిమీద ఏటీ పండించను . . సెట్లూ సేమలూ లెగుస్తే లెగనీ ... అడివి అయిపోతే అయిపోనీ..." అని చెప్పి బసవరాజు యింట్లోకి పోయేడు.

పైడమ్మ కూలికోసం తిరిగింది. కాని చుట్టుపక్కల పొలాల కామందు లెవ్వరూ పైడమ్మనీ, రామన్ననీ తీసుకుందుకి వీలుపడ దన్నారు. పెద్దకాపు చెయ్యి చాలా పొడుగైనది !

రామన్న రోజూ వెళ్లి భూమిని చూసుక వస్తున్నాడు. ఆకలి చంపుకుందుకి, వుడికించుకో గల ఆకులుంటే తెంపి తెచ్చుకొని, వుడికించుక తింటున్నారు. నవ్వులతో కళకళలాడే పైడమ్మలోని జీవం, కళ, హారతికర్పూరంలా హరించిపోయేయి

రామన్న సగం అయ్యేడు. గడ్డం పెరిగింది బట్టలు మాసిపోయేయి. ఉతకడానికి సబ్బూ లేదు, ఓపికా లేదు.

"ఇంక యీాడుండనేం. ఇసాపట్నం పోదాం. ఆడ ఆర్బర్లోనో, కార్కానాలోనో కూలిపని దొరుకుద్ది ... యీాడుంటే పెదకాపు బతక నివ్వడు..." మొరపెట్టుకుంది దీనంగా పైడమ్మ ఇంతవరకూ రామన్న అడ్డంపెడుతూనేవచ్చేడు ... ఇంక అడ్డు పెట్ట లేదు ... "ఎల్లిపోదామే..." అన్నాడు.

---

## కేంద్ర బిందువు

చీకట్లను చీల్చుకుని సుడిగుండాల్లా, వడిబాణాల్లా,
చొచ్చుకొస్తున్నాయి వెలుగులజిలుగుల వలయాలు
కోటి సూర్యుల లెకుమ్మడి ఉదయాల్లా
పురిటినుండి గొంతెత్తిన రక్తారుణ హృదయాల్లా
కళ్ళు విప్పిన యీ కొత్త జ్వాల
బిగించిన పిడికిళ్లలో నుండి
తెగించిన ఆత్మ త్యాగాల్లో నుండి
అప్పుడే పుట్టిన పసిబిడ్డలా
ఎప్పుడూ చావని నిప్పుగడ్డలా
జ్వలిస్తున్నది — ప్రతిఫలిస్తున్నది
ఈ ఉత్సాహపు పిట్టలు
ఈ ఆవేశపు గుట్టలు
అఖాతంలో నుండి ఆకాశంలోకి
ఓ కాంతి హర్మ్యాన్ని నిర్మిస్తున్నాయి
ఓ శాంతి పర్వాన్ని సృష్టిస్తున్నాయి
కూలిపోయిన ఆశలను పేర్చుకుని
మళ్ళీ అసల చక్రాన్ని తిప్పుతున్న
ఈ తరానికి కేంద్ర బిందువు
నా గుండెల్లో వుంది —
ఇంతకూ నేనెవరో తెలుసా..
నేను 'క్రమశిక్షణ'ను
క్రమము తప్పని రక్షణను.

— రామా చంద్రమౌళి

---

రెండు దినాల తరవాత పోదామని నిశ్చయించు కున్నారు ... గూడెంలో తెలిసిన అందరితోనూ చెప్పేరు ... యీ వార్త పెద్దకాపుకి పుల్లిగాడు చేరవేసేడు ... "ఆడు యిసాపట్నం యెలితే పెద్ద కలక్టర్ దొరకి రిపోర్టిస్తే యీ భూమి దున్నడానికి మల్లా తయారయిపోతడేమో ? ... యీాడందుకే ఎల్తున్నాడు..." అన్నాడు పైడమ్మని చిక్కించుకో లేని కసితో పుల్లిగాడు.

"అట్టాగా ?" అన్నాడు పెద్దకాపు.

ఆరోజు వచ్చింది. తెల్లవారుజామునే నడిచి చీపురుపల్లి వరకూ వెళ్లి అక్కడ బసెక్కి వెళదా మనుకున్నారు. ముందు రోజు, ఇంట్లో ఉన్న బిందెలని (దొంగతనం కాగా మిగిలినవి) గిన్నెలనీ గోనెసంచిలో పట్టుకెళ్లి చీపురుపల్లిలో అమ్మేసి వచ్చేడు రామన్న. ఇరవై రూపాయలొచ్చేయి... వాటి ఖరీదు అరవై అయినా ఉంటుంది. అన్ని ఏర్పాట్లూ అయేయి ఆ రాత్రి శివన్న ఇంట్లో తిన్నారు...

ఇంటికొచ్చి పడుకున్నారు... రామన్నా, సింహాద్రీ పైన పడుకున్నారు. డబ్బుందని పైడమ్మ లోన పడుకుంది. డబ్బు మొలదగ్గర చీర మడతలో దాచింది అదమరిచి నిద్రపోయేరు.

చీకట్లో ఒక ఆకారం సడిలేకుండా రావడం, గుడిసెకి నిప్పంటించడం ఎవ్వరూ గమనించనంత వేగాన జరిగింది... గుడిసె బాగా అంటుకున్నాక, అంటించిన పుల్లిగాడే ముందుగా కేకలు పెట్టేడు... "అగ్గి .. అగ్గి ! గుడిసంటుకున్నదర్రో !" అని... రామన్న గుడిసె తగలబడిపోతోంది. మంటల కాంతిలో పట్టపగలులా అయింది. కర్పూరం మండి నంత వేగంగా కాలిపోయింది గుడిసె..

కాలిపోతున్న చీరతో పైడమ్మ పరుగు పరుగున బైటకు వచ్చింది ..

రామన్న ఆ మంటలు ఆర్పబోయేడు. "అమ్మా! ఓలమ్మా! నీ సీర కాలిపోతన్నాదే!" సింహాద్రి అమ్మ దగ్గరకి పరుగుతీసేడు... చీర తడతియ్యాలి కాని లోన లంగాలన్నా లేని పైడమ్మ చీర విడిచీలేకపోయింది . రామన్న పిచ్చి వాడిలా పైడమ్మని పట్టుకొని ఆర్పబోయేడు... కాని ఆరలేదు.. ఆమె ఒళ్ళు కాలిపోతోంది. నిర్జీవంగా కేకలేస్తూ పరుగులు తీసింది... అలసి క్రిందని పడింది ఇంతలో ఒక కుండతో నీళ్ళు తెచ్చి ఆమెమీద ఒంపేడు పుల్లిగాడు మంటలు ఆరిపోయేయి.. ఒళ్లు బొబ్బలుతేరి పైడమ్మ ఉదయానికి ప్రాణాలు వదిలింది..

"ఒలే పైడీ!... నన్నొగ్గిపోనావే! ఈ మాయదారి మడుసులమద్దె మమ్మలొగ్గిపోనావే ?" రామన్న ఆడదానిలా ఏడ్చేడు. సింహాద్రి, తల్లి శవం మ్మీద పడి ఒకే పనిగా కేకలు పెడుతున్నాడు. "అమ్మా ! ఓలమ్మా ! నన్నొగ్గిపోనావే ఓలమ్మా...! నానూ సచ్చిపోతానే !"

గూడెంలోని వాళ్లంతా చందాలు వేసుకొని పైడమ్మకి అంత్యక్రియలు జరిపేరు.. సాగుబడి లేకుండా పడున్న ఆ తాతలనాటి పొలంలోనే, పైడమ్మ అస్తికలు కలిసిపోయేయి.

### 5

రెండు మానవాకారాలు, ఒకటి పెద్దదీ, రెండోది చిన్నదీ, ఒకటే వెలుగూ లేని ఆ సంధిలో కాలిబాటని నడుస్తున్నాయి వేగంగా... వెనుకనించి విపత్తు తరుముకనస్తున్నట్టు పరుగులీస్తున్నాయి.

"యేగం యేగం నడవరా.. మనం కనిపిస్తే సంపుతారు పెదకాపు మడుసులు."

చిన్న ఆకారం పరుగుతీస్తోంది "అమ్మని సంపినారు .. మనల్ని సంపుతార్రా అయ్యా ?"

శివన్నకి కబురు తెలిసింది . రామన్నని ప్రాణాలతో ఊరునించి పోనివ్వరని . వాడు బతికుంటే భూమిమీద వాడికి హక్కుంటుంది

శివన్న, రామన్ననీ, సింహాద్రినీ ఆరాత్రి ఎవరికీ తెలియనిచోట దాచేడు. "సీకట్లో ఎలితే పెమాదం తెల తెల్లవోరుతూ వుంటే బేగి బేగెల్లిపోతే బాదనేదు" అన్నాడు శివన్న

ఆ రాత్రి రామన్నకోసం నలుగురు మనుష్యులు

కర్రలు పట్టుక వెతికేరు, పిచ్చికుక్కకోసం వెతికినట్టు. కాని రామన్న దొరకలేదు.

గడ్డికుప్పల్లో దాగున్న యిద్దర్నీ తెల్లవారు జామున శివన్న ఊరి అవతల వరకూ తీసుకెళ్లి వదిలిపెట్టి, రామన్న చేతిలో పదిరూపాయల కాగితం వుంచి, "జాగర్తగెళ్లు నేస్తం! సింహాద్రిని కాపాడుకో! ఆడే సదువుకొని, పెద్దోడయి, నిన్నూ, నన్నూ సూడాల!"

"ఈ దొరల కొలువుల్లా మన బతుకు లింతేరా శివన్నా!" రామన్న ఏడ్చేడు, శివన్నని కౌగిలించుకుని.

"యెల్లు ... బేగెల్లిపో!" శివన్న వీడ్కోలు చెప్పేడు.

ఇప్పుడే రెండు మానవాకారాలూ దౌడు తీస్తున్నాయి.

"అమ్మ మనకింక లేదురయ్యా! అమ్మా! ఓలమ్మీ!" సింహాద్రి అమ్మని ఊళ్లో వదిలి వెళిపోతున్నట్టు ఏడ్చేడు.

"పల్లకోరా సింహాద్రీ ... పల్లకో!" కొంత దూరం నడిచేరు. ఇంతలో...

దూరంనించి, వెనకగా అడుగుల సడి! ఎందరో పరుగెడుతున్నట్టు ... తరుముక వస్తున్నట్టు! సింహాద్రిని భుజమ్మీద వేసుకొని, తుప్పలలోపడి, వెళ్లి, మామిడిచెట్టు చాటున కదలకుండా నిలబడ్డాడు రామన్న.

పెద్ద చేపాటి కర్రలు పట్టుకొని నాలుగు మానవాకారాలు వెతుకుతున్నాయి వాళ్లకోసం. అక్కడ ఆగి చీకట్లో వెతికేయి.

"ఇక్కడే మాట లినబడ్డాయి. ఏడ మాయ మయినారు?" ఒక గొంతు.

రామన్నకి బతకాలన్న కోరిక పోయింది పైడమ్మ పోయేక బతికి ఏం లాభం? చెట్టుచాటు నుంచి బయటపడి ముందుకొచ్చేడు. "సంపండ్రా! నన్నూ నా బొట్టెడ్నీ సంపండ్రా! బతికి నాబం ఏటుందిరా మాకు. .!" పెద్ద కేకపెట్టేడు.

"హమ్మయ్య! దొరికినాడు! నేనా సింహాద్రీ శివన్నని! ఆళ్లు నిన్నొగ్గరని తెలిసి, గూడెంలోని మనోళ్ల నెంటేసుకొచ్చినా! పద ... నిన్ను పెద్ద రోడ్డెక్కిస్తాం!"

## కొలువు

రామన్న భళ్లున ఏడ్చేసేడు. "శివన్నా ... ! నీ రుణం తీర్చుకోలేనా..."

పెద్దరోడ్డు ఎక్కేసరికి తెల్లవారింది బళ్లూ, లారీలూ, బస్సులూ వెళ్తూ వస్తున్నాయి.

"ఇంక మీరెల్లండన్నా! నాకింక బెంగనేదు!" రామన్న సెలవు పుచ్చుకున్నాడు...

అందరూ సింహాద్రిని ఎత్తుకొని బుగ్గలు ముద్దు పెట్టుకున్నారు... "పెద్దోడివై... దొరవై... మా బాదలు తీరసాలిరా సింహాద్రీ!" అన్నాడు శివన్న...

"అట్టానే మావాఁ. .!" సింహాద్రి అన్నాడు... వాడి మనస్సులో ఏదో దృఢనిశ్చయం.

సింహాద్రి ప్రక్కని నడవగా రామన్న ముందుకి సాగేడు...

సింహాద్రి మనస్సులో అమ్మ రూపం చిరునవ్వులతో కనిపిస్తోంది.. తాసిల్దారు దొర రూపం కూడా కనిపిస్తోంది... "దొరనాగవాల!" అనుకున్నాడు... ఆ లేతమనస్సులో ఈ అన్యాయానికి ప్రతీకారం చెయ్యాలన్న కోరిక మొలకెత్తింది.. "సదువుకోవాల.. దొరనాగవాల..." అదొక్కటె వాడి కోరిక...

"నీ పేరు రామన్నకదూ?" గూడుబండి లోంచి వచ్చిన స్త్రీ కంఠం విని ఉలికిపడ్డాడు సింహాద్రి...

"ఔనమ్మా!" గూడుబండిలోని ముసలావిడని గుర్తుపడదామని ప్రయత్నించేడు.

"ఆ బొట్టెడు సింహాద్రికదూ?"

"ఔనుతల్లీ... తమరెవరు?"

"మరిసేపోనావా? ఆ దినం సీపురువల్లెడుతూ దార్లో కల్సినాం?"

"గుర్తుందమ్మా.. ఏడకెళ్తున్నారు..." ఎవరో ఆప్తులు కనిపించినట్టు ఆనందిస్తూ, ఆమె ప్రక్కనే కూర్చున్న యువతిని చూస్తూ అడిగేడు

యువతి ముఖం విచారంగా ఉంది.. ఆనాటి చాకు చూపులు లేవు...

"నువ్వేటిలాగయిపోనావు? బొట్టెడేటిలా గయిపోనాడు?" ముసలావిడ అడిగింది.

రామన్న చెప్పేడు... దుఃఖంతో గొంతు పూడ్చుకపోయింది.

ముసలావిడ ఆశ్చర్యంగా విన్నది... యువతి సానుభూతితో విన్నది... ఆఖరికి నిట్టూర్చి అన్నది. "మనందరి బతుకులూ ఒక్కనాగే ఉన్నాయి బాబూ! ఈ పిల్లనా రోజు దిగబెట్టినానా? నలుగురూ బుద్ది సెప్తే ఏలుకుంటానన్నాడా? నెల తిరక్కుండ ఎవుర్నో ఎంటేసుకొని ఊరొదిలిపోనాడు... అయిపునేదు. అక్కడుండి ఏటి జేస్తాడని ఇంటి కొట్టుకపోతన్నాను!"

రామన్న సానుభూతి వ్యక్తపరిచేడు.

"మరాడ్ని వొదిలివోలిసిందే... ఏటి జేస్తాం కరమ..! బొట్టెడ్ని బండిలో ఎక్కించు...నువ్వూ బండిలో కూకో బాబూ! అలిసిపోనావ్!" ఆమె అంది రామన్నని ఆదరంగా చూస్తూ...

రామన్న యువతి కళ్లలోకి చూసేడు.. ఆమె చిరునవ్వు నవ్వి కళ్లతో సమ్మతి తెలిపింది...

రామన్న కాదనలేదు.

బండి ఆగింది

సింహాద్రిని అందించేడు ... యువతి అందుకుంది.

రామన్న బండివాడి ప్రక్కనించి ఎక్కి ముందుకు కూర్చున్నాడు

బండి కదిలింది

రెండు మానవ సంసారాలు ఎక్కడివో వచ్చి ఆ బండిలోని గూటికింద చేరి, ఒకటయి, భవిష్యత్తులోకి సాగిపోయేయి.

( అయిపోయింది. )

### అంకితం

నా గురుతుల్యులు కీ. శే. పులగుర్తి రామలింగస్వామి, బుర్రా అప్పారావు, పంతుల శ్రీరామశాస్త్రిగార్లకూ, స్వర్గీయులు నా తండ్రిగారైన మంథా శ్రీరాములుగారికీ, వారి ఆత్మలకు శాంతిని కోరుతూ

— రచయిత

## సినిమా

(25వ పేజీ తరువాయి)

### గౌరమ్మా... రెండు షెడ్యూల్స్ పూర్తి!

గజానన చిత్ర పతాకం క్రింద ఎన్. పుష్పరాజ్, యం. బసిరెడ్డి నిర్మిస్తున్న "గౌరమ్మా — నీ మొగుడెవరమ్మా" చిత్రం యిప్పటికి రెండు షెడ్యూల్స్ పూర్తయింది. అంటే దాదాపు 7 రీళ్ల చిత్రం తయారైంది.

కళాభినేత్రి కథానాయికగా నటిస్తున్న యీ చిత్రంలో ఆమె పాత్ర సరికొత్త పంథాలో నడుస్తుంది, మాస్ + క్లాస్ అప్పీలు వున్న యీ పాత్రకు జోడుగా రామకృష్ణ నటిస్తున్నాడు. జయసుధ, ప్రభాకరరెడ్డి ముఖ్య పాత్రల్లో కన్పిస్తారు.

చిత్రానికి మకుటం పెట్టడంలో నిర్మాతలు ఎంతో ముందు జాగ్రత్త వహించారని చెప్పొచ్చు. చిత్రం పేరు వినడానికి, చదవడానికి, పదే పదే చెప్పుకోవడానికి సులభంగా వుంది. అ, ఆల (అక్కినేని, ఆదుర్తి) కాంబినేషన్‌లో విక్టరీని సాధించిన చిత్రం "మూగమనసులు." ఆ "మూగ మనసులు" చిత్రంలో హిట్ అయిన ఆత్రేయగారి పాటల్లో "గౌరమ్మా — నీ మొగుడెవరమ్మా" ఒకటి. అలాంటి బహుళ ప్రజాదరణ పొందిన గీతం యొక్క మొదటి చరణం గజానన చిత్ర వారి చిత్రం పేరు కావడం శుభసూచకం కాదా?

### దీపక్ కృషి

"పచ్చని సంసారం", "పండంటి కాపురం", "గాంధీ పుట్టిన దేశం" మున్నగు చిత్రాలు దర్శకుడిగా లక్ష్మీదీపక్ అంతస్తును పెంచాయి. ఆపై వచ్చిన "ఇంటికోడలు" చిత్రంగూడా ప్రజాదరణ పొందింది. కొన్ని చిత్రాలు దెబ్బ తిన్నందువల్ల ఒక దర్శకుడ్ని చిన్నచూపు చూడడం అవివేకం. చిత్రం ఫెయిల్ అవడానికి ఎన్నో కారణాలు వుంటాయి.

ఈమధ్య విడుదలైన అనంతలక్ష్మీ వారి "ఈకాలపు పిల్లలు" చిత్రం చూచినపుడు, లక్ష్మీదీపక్ కృషి, పట్టుదల, శక్తిసామర్థ్యాలు ప్రతి ఫ్రేములో కన్పిస్తాయి. ప్రతి సన్నివేశాన్ని ఎంతో సూక్ష్మదృష్టితో పరిశీలించి షూట్ చేసినట్టు బోధపడుతుంది. మళ్లీ లక్ష్మీదీపక్ ప్రతిభ ప్రకాశంగా ప్రకాశిస్తుంది "గౌరమ్మా — నీ మొగుడెవరమ్మా" చిత్రంలో. మనకున్న వర్ధీ దర్శకుల్లో దీపక్ ఒకరు.

— శ్రీనివాస్